నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శనివారం | ఏప్రిల్ 6, 2024 | www.navatelangana.com

సమానత్వం కోసం జీవితకాలం పోరాడిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సమానత్వం కోసం జీవితకాలం పోరాడిన రాజకీయ వేత్త భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం హన్మకొండలోని తన స్వగృహంలో బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతి సందర్భంగా కడియం శ్రీహరి, ఆయన కూతురు, వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారన్నారు. ఆయన జీవి త పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'కడియం'ను కలిసిన కార్పొరేటర్లు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మాజీ ఉపముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కావ్యను కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు కలిసి అభినందనలు తెలిపారు. శుక్రవారం హన్మకొండలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంటికి వెళ్లిన వర్ధన్నపేట నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ఆవాల రాధికారెడ్డి, సిరంగి సునీల్‌కుమార్, జక్కుల రజిత వెంకటేశ్వర్లు, జన్ను శీబారాణి అనిల్, ఈదురు అరుణ విక్టర్ తదితరులు కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి, కావ్యకు అభినందనలు తెలిపారు.

సిద్దార్థ్ రాజ్‌కు సీవీ రామన్ యంగ్ జీనియస్ అవార్డు

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా దేశాయిపేట రోడ్డులో ఉన్న సంఘమిత్ర టెక్నో స్కూల్‌లో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థి కంది కొండ సిద్ధార్థ్‌రాజ్ రాష్ట్ర వ్యాప్తంగా నాలుగవ ర్యాంకు, వరంగల్ జిల్లా మొదటి ర్యాంకు సాధించిన సందర్భంగా హైదరాబాద్‌లోని సాయి వేడుకల మందిరంలో నిర్వహించిన అవార్డ్స్ ఫంక్షన్‌లో ముఖ్యఅతిథి ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్‌రెడ్డి, అలాగే ప్రముఖ గేయరచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ చేతుల మీదుగా సిద్దార్థ్ రాజ్ అవార్డ్ అందు కున్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ మహేందర్ తెలిపారు.

ఈ సందర్భంగా సిద్దార్థ్ రాజ్ మాట్లాడుతూ సంఘ మిత్ర టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ మహేందర్, వెంకటరెడ్డి, స్కూల్ టీచర్ల ప్రోద్బలంతో జిల్లా ర్యాంకు సాధించాను అని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి కొండాను విమర్శిస్తే సహించేది లేదు

నవతెలంగాణ-కాశిబుగ్గ



రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను విమర్శిస్తే ఊరుకునేది లేదని, విమర్శించే వారిని రోడ్లమీద తిరగనివ్వమని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ హెచ్చరించారు. శుక్రవారం 27వ డివిజన్ దయానంద కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మీసాల ప్రకాష్ మాట్లాడుతూ ఫోన్ టాపింగ్ విషయంలో కేటీఆర్ స్వయంగా ఒప్పుకున్న సంగతి సోషల్ మీడియాలో ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేటీఆర్ న్యాయపరంగా వెళ్లాలి కానీ అనవసరంగా తమ మంత్రి కొండా సురేఖపై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నమ్ముకున్న కార్యకర్తలకు ఆదుకోవడంలో ముందుండే కొండా దంపతులు తమ స్వయంకృషితో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎదిగారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తాటా తీసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ సాంబరాజు, కాంగ్రెస్ నాయకులు గిరిగిరి పుష్ప, నమిండ్ల లావణ్య, గుల్లపల్లి రామకృష్ణ, జంగం ప్రభాకర్, ఎర్రం కమల్, సర్దార్ జస్బీర్ సింగ్, పోలేపాక విశాల్‌బాబు, కట్యూరి అన్వేష్, నాగరాజ్, యశ్వంత్ పాల్గొన్నారు.

వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలో మలేరియా ప్రబలుతుండడంతో గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి రక్త పరీక్షలు చేయాలని, అందుకు అనుగుణంగా ప్రజలకు మందులు పంపిణీ చేయాలని ప్రాథమిక వైద్యురాలు జ్యోతి అన్నారు. బుధరావుపేట ఎస్సీ కాలనీలో మలేరియా పాజిటివ్ కేసు నమోదుకాగా మలేరియా పాజిటివ్ వచ్చిన వారి నివాసాలలో పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు చేపట్టి గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో రసాయన మందులు పిచికారి చేయించి వ్యాధి ప్రబలకుండా తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే పారిశుద్ధ్య కార్యక్రమాలను సబ్‌యూనిట్ అధికారి నంద శుక్రవారం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గోడిశాల భాస్కర్, ఆశ వర్కర్లు భవాని, జ్యోతి, లలిత, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని బట్టు తండ 2 గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు అసావత్ రవి రోడ్డు ప్రమాదం లో ప్రమాదవశాత్తు కాలు విరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యం లో శుక్రవారం బీ ఆర్ ఎస్ మండల నాయకులు శుక్రవారం రవి ఇంటికి వెళ్ళి పరామర్శించి అతనికి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమం లో నాయకులు మాదురి రాజు, నల్లపు సంధీప్, దబ్బెట విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు ...

కాంగ్రెస్ పార్టీ దూప తండా గ్రామ అధ్యక్షుడు తిరుపతి తల్లి శుక్రవారం మరణించగా వారి కుటుంబాన్ని పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పరామర్శలో నాయకులు గొడుగు బిక్షపతి, గొడుగు రమేష్, భూక్యా మోహన్ నాయక్, భాస్కర్ నాయక్, చల్ల వెంకన్న, బంటి, రవి పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ బోనాలు

నవతెలంగాణ-చెన్నారావుపేట



ముదిరాజ్ ల కుల దైవం పెద్దమ్మ బోనాల పండుగను మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో కుల పెద్ద మనిషి చిరబోయిన బిక్షపతి, సొసైటీ అధ్యక్షులు చెలకలపెల్లి పెద్ద వీరస్వామిల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ మాట్లాడుతూ కుల దైవం పెద్దమ్మ బోనాల పండుగ ను నిర్వహించడం వలన ఐక్యత, అభివృద్ధి పెంపొంది సంస్కృతి సంప్రదాయాలు పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి,పెద్ద వీరస్వామి, నిమ్మన్న బోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమానత్వ సాధనే డాక్టర్ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి











నవతెలంగాణ-వరంగల్

విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సమాన సాధనే దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్‌కు మనమిచ్చే నిజమైన ఘన నివాళి అని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరూరి కుమార్ అన్నారు. జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా వరంగల్ రామన్నపేట పాపయ్యపేట ప్రధాన కూడలిలో కేవీపీఎస్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారినవర్గాల కోసం, ప్రజా సం క్షేమానికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కి ఘనమైన నివాళులు అర్పించడం అంటే మన దేశంలో నేటికి కొనసాగు తున్న దుర్మార్గమైన దారుణమైన కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయడమేనన్నారు. దేశంలో మనువాద మతోన్మాదుల పాలనలో దుర్మార్గమైన దారుణమైన కులవ్యవస్థ పెరిగిపోతోందన్నారు. రాజ్యాంగ హక్కులు కాలరాయపడుతున్నాయన్నారు.

జగ్జీవన్‌రామ్ కార్మికశాఖ మంత్రిగా కార్మిక సంక్షేమ చట్టాలను తీసుకువస్తే నేటి మనువాద మతోన్మాద పాలకులు నాలుగు లేబర్ కోడ్‌లుపెట్టి కార్మిక చట్టాలను యాజమాన్యాలకు తాకట్టుపెడుతున్నారన్నారు. ఉద్యోగుల భీమా చట్టం ద్వారా ప్రావిడెంట్ ఫండ్ ను ఏర్పాటు చేసి కార్మికుల జీవితాలకు భరోసా కల్పిస్తే నేటి మనువాద మతోన్మాద పాలకులు ఆ నిధులను కాజేస్తున్నారన్నారు. వరంగల్ జిల్లా లో సైతం దళిత ఉద్యోగులకు ఇళ్లు అద్దెకు ఇవ్వకపోవడం నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో కొంగర వరుణ్, మడిపోజు అనిల్, ఇనుముల కిరణ్, కుమారస్వామి, వీరస్వామి, దామర శ్రీను, శివ, రమేష్, దాసు తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : దేశాభివృద్ధిలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని సీపీఐ (ఎం) కాశీబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను శుక్రవారం 13వ డివిజన్ దేశాయిపేటలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బషీర్, ప్రగతి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ సొసైటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మేకల కరుణాకర్, దామెర ఏలియాలు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్రం సిద్ధించి 76 ఏళ్లు గడిచిన దళితుల బతుకుల్లో ఇప్పటికీ మార్పు రాలేదని, ఇప్పటికైనా దళిత నేతలు మనువాద అగ్రకుల పార్టీల నుంచి బయటికి వచ్చి శక్తితో రాజ్యాధికారం వైపు పయనించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇల్లందుల సాల్మన్, స్వామి, విజయరావు, విజయ్ కుమార్, మాదాసి రాజు, జన్ను దేవదాస్, జన్ను రవి పాల్గొన్నారు.

బల్దియా లో ...

డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతి పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధికారులు సిబ్బంది ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎంహెచ్‌ఓ ఇతర ఉన్నతాధికారులు మాట్లాడుతూ కమీషనర్ ఆదేశం మేరకు జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ దేశ తొలికేబినెట్‌లో కార్మికశాఖ మంత్రిగా నిరుపమాన సేవలందించారని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముం దుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, హెచ్‌ఓ రమేష్, టిపిఆర్‌ఓ రాజేష్, ఈ ఈ సంజయ్ కుమార్, టిఎంసి రమేష్, జేఏసి అధ్యక్షులు గౌరీ శంకర్, సూపరింటెండెంట్‌లు బాకం సంతోష్, ఆనంద్, జేఏసి ప్రధాన కార్యదర్శి గోల్కొండ శ్రీను, రాజరపు భాస్కర్, బొట్ల రమేష్, పుల్ల రమేష్ పాశం రవి తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అహర్నిశలు కృషి చేశాడని ఎమ్మార్పీ ఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు మైసి శోభన్‌బాబు అన్నారు. శుక్రవారం పట్టణంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శోభన్ బాబు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఈ దేశానికి అందించిన సేవలు మరువలేన్నారు. దేశస్వాతంత్ర్యం, సమానత్వం కోసం, అణగారినవర్గాలకు రాజకీయ ప్రాధాన్యత అవకాశాల కోసం, కార్మిక, కర్షకహక్కుల కోసం ఉక్కు పిడికిలై నినదించిన ఉద్యమ కెరటం బాబు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. ఆరెపల్లి బాబు మాట్లాడుతూ భారతదేశ ఉప ప్రధానిగా అనేక సేవలందించిన మహోన్నత శిఖరం బాబు జగ్జీవన్ రామ్.ఈ తరం యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో పేరుకపోయిన కులపీడనను తరిమేసేందుకు నడుం బిగించాలన్నారు. జిల్లా నాయకులు చిలపాక బాబు, పట్టణ కులపెద్ద మనిషి మాదాసి సదానందం, ఎమ్మార్పీఎస్ టీఎస్ సీనియర్ నాయకులు బాణాల శ్రీనివాస్, వేల్పుగొండ రాజు, మైసి దేవేందర్ మాదాసి కుమార్, కుక్కమూడి సూరి, ఇస్రం కుమార్, పోగుల ప్రభుదాస్, బోడ ప్రతాప్,నమిండ్ల సురేష్, పవన్, నల్ల రవి, రవీందర్, కేశపాక బాబు, మాదాసి తేజ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

భారతరత్న ఇవ్వాలి : ఏబీఎస్ఎఫ్

ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్టీ గర్ల్స్ కళాశాలలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ దేశ స్వతంత్ర ఉద్యమం, సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని దేశం కోసం ఎనలేని కృషి చేశారన్నారు. దళితుల హక్కుల కోసం నిరంతరం దళిత అభ్యుదయ కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త కొనియాడారు . భారతదేశానికి కేంద్ర మంత్రిగా వివిధ శాఖలలో పనిచేసి భారత తొలి ఉప ప్రధానిగా ఎన్నికయ్యారని తెలిపారు. విద్యార్థి మిత్రులు బాబు జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకొని చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వప్న, శ్రీలత, కావ్య, రమ్య సుమలత, భాగ్యశ్రీ, అనిత సౌజన్య ప్రణీత, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మాదిగ ఐక్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంకినేని రాజు, బొట్ల సిద్దు, పసుల కుమార్, సింగారపు మహేందర్, మేడి చరణ్,బోట్ల రఘుమోహన్, మాదారపు శ్రేయస్, వీరన్న, బోట్ల జుమ్మి, పసుల శీను, నరేష్, .శ్రీకాంత్ రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో శంకర్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాసులు, ఏపీఓ సుశీల్‌కుమార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కల్లెడలో దళితరత్న అవార్డు గ్రహీత చిన్న పాక శ్రీనివాస్, అంబేద్కర్ అవార్డు గ్రహీత జంగిలి బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి యాలాద్రి, కుమార స్వామి, శ్రావణ్,రాపాక మధు తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం సాగించి రాజకీయ సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం ఎర్రబెల్లి మాట్లాడుతూ వివక్షను ఎదుర్కొంటూ ఉపప్రధాని స్థాయికి రావడం జగ్జీవన్‌రామ్ అకుంఠిత దీక్ష, పట్టుదల, క్రమశిక్షణ అని చెప్పడంలో అతిశయోక్తి లేదు అన్నారు. దళితుల హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలుచేయడానికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేనిది అన్నా రు. అలాగే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ఆయన వారసురాలు మీరాకుమార్ పార్లమెంటులో నిర్వహించిన పాత్ర సైతం ఎంతో గొప్పది అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, ఎంపీటీసీ ఐత రాంచందర్, ఎండి ఉస్మాన్, మల్యాల నరసింహమూర్తి, గబ్బెట బాబు, మచ్చ సత్యం, గడ్డం కుమార్, గారె కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, దళిత రత్న అవార్డు గ్రహీత ఐత మల్లేష్, విగ్రహాల కమిటీ అధ్యక్షులు ఐత రాజు, నాయకులు మాచర్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ ఎండి ఉస్మాన్, మల్యాల నరసింహమూర్తి, కుమార్, కోతి వీరన్న సోడపు శ్రీనివాస్, కోతి కళ్యాణ్, పిరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రాధాన్యతను విస్తృతం చేయండి : నోడల్ అధికారి

నవతెలంగాణ-వరంగల్



ఓటు హక్కు ప్రాధాన్యతను విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి అభిప్రాయపడ్డారు.లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ లోక్ సభ నియోజక వర్గ పరిధి 106 వరంగల్ (తూర్పు) నియోజకవర్గానికి సంబంధించి స్వీప్ -2024 అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వరంగల్ స్టేషన్ రోడ్‌లో దివ్యాంగులు సీనియర్ సిటిజన్‌లకు ఓటు హక్కు చైతన్యంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి నోడల్ అధికారి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు, సీనియర్ సిటిజన్‌లు రానున్న ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించు కోవాలని పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు వద్దులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ప్రధానంగా సీనియర్ సిటిజన్‌లు వారి పిల్లలకు ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసి పోలింగ్‌లో భాగస్వాములను చేయాలని, అర్బన్ ప్రాంతంలో పోలింగ్ శాతం తక్కువగా నమోదు కావడం విచారకర మని, ఒక్క ఓటే కదా వేయకుంటే ఏమవుతుందనే ధోరణి విడనాడాలని, దివ్యాంగులు శారీరకంగా వైకల్యం ఉన్నప్పటికిని మానసికంగా చాలా బలవంతులని పిడ బ్ల్యుడి ఓటర్లను కూడా చైతన్యం చేసి పోలింగ్ లో భాగస్వాములు అయ్యేలా చూడాల్సిన అవసరం ఉందని, పోలింగ్ సమయంలో పిడబ్ల్యుడి ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా ఉచితంగా ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా నోడల్ అధికారి తెలియజేశారు.

ఈ సందర్భంగా పిడబ్ల్యుడి సీనియర్ సిటిజన్‌లతో ఓటరుప్రతిజ్ఞ నిర్వహింపజేశారు.అంతకు ముందు కళాజాత బందం ద్వారా ఓటు హక్కు వినియోగంపై పాటలరూపంలో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ విశ్వజ, డిఎస్డిఓ సత్యవాణి, వరంగల్ (తూర్పు) నియోజకవర్గ స్వీప్ నోడ ల్ అధికారి కోలా రాజేష్ కుమార్ గౌడ్, టిఎంసి రమేష్, నవతెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి.అజీమ్, సీనియర్ సిటిజన్‌లు రాజేంద్రప్రసాద్, మల్లారెడ్డి, సంజీవ రావు, దివ్యంగ సంఘ నాయకులు రాజేందర్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ దేశాయిపేట సికేం కళాశాల కూడలి ఆవరణంలో ప్రగతి బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ సొసైటీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మేకల కరుణాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి బషీర్ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ 1946 మధ్యంతర ప్రభుత్వంలో కార్మిక శాఖమంత్రిగా, కేంద్ర కేబినెట్ మంత్రిగా, దేశ ఉప ప్రధాన మంత్రి వంటి గొప్ప పదవులు అనుభ వించారని గుర్తు చేశారు. దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏలీయా, ఇల్లందుల సోలోమోన్,స్వామి, విజ యరావు, విజయ్‌కుమార్, మాదాసిరాజు, జన్ను దేవదాస్, జన్ను రవి పాల్గొన్నారు.



ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట



ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ఇటుకాలపెల్లి గ్రామంలో ఉపాధిహామీ కూలీలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫీల్డ్‌అసిస్టెంట్, టెక్నికల్‌అసిస్టెంట్‌లతో కూలీల సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం కూలీలతో సమావేశమై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత వ్యవసాయ కార్మికులకు పనిభద్రత కల్పించడం కోసం తీసుకువచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం రోజురోజుకు పనులను తగ్గిస్తూ గ్రామాలలో ఒకటి రెండు గ్రూపులు మాత్రమే పనిచేస్తూ ప్రతి గ్రామంలో 40 నుండి 50 గ్రూపులు పని లేకుండా ఎదురు చూస్తున్నాయన్నారు. పనులకు ఫిబ్రవరి 5వ తేదీ ఇప్పటి వరకు బిల్లులు కూడా విడుదల చేయకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. అధికార యంత్రాంగం ఉపాధిహామీ పనులను గ్రామాలలో విస్తృత పరిచి, వ్యవసాయ కూలీలకు భద్రత కల్పించాలన్నారు. ఉపాధి హామీని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రోజురోజుకు బడ్జెట్లో కోతలు విధిస్తూ పనులనుకానిస్తూ కేటాయించిన ఆ కొద్ది డబ్బులు కాంట్రాక్టర్‌కే పరిమితమైపోతున్నాయన్నారు. ఉపాధి హామీ పని వల్ల పని దొరకడం లేదని, ఉపాధి హామీ పనులు కల్పించకుండా చాలా మంది ఉపాధి హామీ కార్డులను ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్డులను తొలగించాయని తెలిపారు. నేషనల్ ఫోటో మానిటరీ పెట్టేసి ఉదయం సాయంత్రం పనిచేసే కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనిని తీసివేశారని వెంటనే పట్టణ ప్రాంతాలకు ఉపాధి పనిని విస్తరించాలన్నారు. పని వేతనాలు ఏ వారానికి ఆవారం ఇచ్చే విధంగా చూడాలని కొత్త జాబ్ కార్డులను మంజూరు చేయాలని ఆయన కోరారు.

మార్చి నెల నుండి మే నెల వరకు సమ్మర్ అలవెన్స్‌ల కింద వేతనాలు పెంచాలని, దూర ప్రాంతాలకు వెళుతున్న రవాణా చార్జీలను కూడా వేతనాల్లో కలపాలన్నారు. ఉపాధి హామీ పని ప్రదేశంలో చనిపోయిన కూలి కుటుంబానికి తక్షణ సాయం కింద ఎంపీడీవో రూ. 5000 కలెక్టర్ ద్వారా రూ.50వేలు ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు చనిపోతే రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ కార్డు ఉ న్న పేదలు సహజంగా మరణిస్తే రూ.5 లక్షల ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఉపాధిహామీ పనుల సీజన్ రాకముందు పనులను గుర్తించే ఆనవాయితీ లేకుండా పోయిందని పనులను గుర్తించి అన్ని గ్రూపులకు పని కల్పించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీలో రోజు వేతనం రూ.600 చొప్పున ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకు నిర్లక్ష్యానికి గురి చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు అనేకమంది వలసలు పోతున్నారని వలసలను నివారించడం కోసం వారి గ్రామంలో వారికే పనులను కల్పించడం కోసం వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రాలను ఈ ప్రభుత్వాలు మానుకోవా లని హితవుపలికారు.

జిల్లాలోని అధికార యంత్రాంగం ఉపాధి హామీ పనుల పట్ల పూర్తి నిర్లక్ష్యంతో ఉందని జిల్లా అధికార పీఠం యంత్రాంగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బస్క మొగిలి, మండల పైడి, రాము, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శనివారం | ఏప్రిల్ 6, 2024 | www.navatelangana.com

నయీంనగర్ బ్రిడ్జి కూల్చివేత పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ నయీం నగర్ నాల వద్ద ఉన్న పాత వంతెన కూల్చివేత పనులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా నయీంనగర్ ప్రజలు నూతన బ్రిడ్జికోసం, వరదలు లేని నగరం కోసం ఎదురుచూస్తున్నారని 50 ఏళ్ల తర్వాత కొత్త వంతెన నిర్మాణం ద్వారా వారి కళ సకారం కానుందన్నారు. నాళాలు ఆక్రమణకు గురికావడంతో వర్షాకాలంలో వరద భీభత్సంతో రెండు పర్యాయాలు హన్మకొండ నగరం మునిగి పోవడంతో ప్రజలు ఆర్థికంగా మానసికంగా కృంగిపోయినా బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి కూడా నయీంనగర్ బ్రిడ్జికి శాశ్వత పరిష్కారం చూపలేక పోయారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే వర్షాకాలం వరదల సందర్భంగా



నాల ఇరువైపులా కాలనీల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లి నిధులు తెప్పించి పనులు ప్రారంభానికి కషి చేశానని తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలి వర్షాకాలం రాక ముందే మూడు నెలలలోపే పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అభివద్ధి అంటేనే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి..అభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యమన్నారు.

ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, నాయకులు మొహమ్మద్ అజీజ్ఖాన్, టి.అశోక్రావు, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, చాడ స్వాతి రెడ్డి, వేముల శ్రీనివాస్, చీకటి శారదా ఆనంద్, మానస రాంప్రసాద్, మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, సుంచు అశోక్, సీనియర్ నాయకులు బిన్నీ లక్ష్మణ్, నాయిని లక్ష్మా రెడ్డి, తౌటం రవీందర్, పులిరాజు, మిర్జా అజీజుల్లా బేగ్, డాక్టర్ శ్రవణ్ కుమార్, తోట వెంకటరాజ్కుమార్, నలుబోల సతీష్, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల పక్కన ఉన్న ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న నాలుగు కుటుంబాల ఇండ్లు అగ్నికి ఆహుతికావడంతో ఉండడానికి నిలువ నీడ లేకుండా రోడ్డున పడ్డారని తక్షణమే ప్రభుత్వం వారికి ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం నాయకులు చక్రపాణి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైరిపోతుల హేమలత ఇంట్లో ఉదయం దేవుడికి దీపంపెట్టి పనులకు వెళ్లిపోగా ప్రమాదవశాత్తు ఇల్లు పూర్తిగా దగ్ధమవడంతో బియ్యం బట్టలు టీవీ అత్యవసర వస్తువులు రూ.10 వేలు మంటల్లో కాలిపోయాయని, పెండ్యాల తిరుపతి, శ్యామల, శంకర్, దేవర రమాదేవి ఇండ్లు పాక్షికంగా దగ్ధమవడంతో ఆస్తి నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం వారి గుడిసెస్థలంలో ఇందిరమ్మ ఇండ్ల కింద రూ.5లక్షలతో పక్క గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుడపాక రాజేందర్, ఎన్నం వెంకటేశ్వర్లు, రమేష్, సంపత్, సుధాకర్, రాజు,రాణి, అనిత తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమం కోసం పుట్టిన ఆర్పీఐ

- ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పేద ప్రజల సంక్షేమం కోసం 1956లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన పార్టీ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవి కుమార్అన్నారు. శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రవికుమార్ ఆధ్వర్యంలో పలు పార్టీలకు చెందిన నాయకులు ఆర్పిఐలో చేరగా వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఈసం శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా ఈసం రవి, మహబూబాద్ జిల్లా అధ్యక్షుడిగా సుర్ణపాక రామ్ దొర, భద్రాద్రి కొత్తగూడెం కమిటీ జనరల్ సెక్రటరీగా గుగ్గల లక్ష్మయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధిగా జాడి చొక్కారావులను నియమించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా వరంగల్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేయాల్సిందిగా రాందాస్ ఆత్రవాలె ఆదేశాలమేరకు పోటీ చేస్తున్నానని వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అందరూ తన గెలుపు కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సరిగోమల స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

'క్రీస్తుజ్యోతి' హాస్పిటల్లో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ కాకాజీ కాలనీలోని క్రీస్తు జ్యోతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో డాక్టర్ రెవరెండ్ పాల్సన్ రాజ్ జన్మదినం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు హాస్పటల్ చైర్మన్ డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రదీప్కుమార్ మాట్లాడుతూ డాక్టర్ రెవరెండ్ పాల్సన్ రాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని పేద ప్రజలకు వైద్య సేవలు ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరం ద్వారా ఆర్థో, గైనిక్, యూరాలజీ, జనరల్ సర్జన్, జనరల్ ఫిజిషియన్ లకు సంబంధించిన రోగులకు ఉచితంగా ఓపి చూడడంతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించి అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్యం అందించామని తెలిపారు. రోగులకు అత్యాధునిక ఇంజక్షన్లు ఇవ్వడంతో వైద్యులు పలుసూచనలు చేశారన్నారు. ఈ వైద్య శిబిరంలో 400 మందికి పైగా వైద్య సేవలు పొందారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ సత్యం , డాక్టర్ దివ్య, హాస్పటల్ మేనేజర్ హైమా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యం వైపు దూసుకెళ్లాలి

- కూడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వికాస్ మాస్టర్జీ హై స్కూల్ లో సయొనారా-2024 పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాస్టర్జీ విద్యా సంస్థల చైర్మన్ సంగం రెడ్డి సుందర్రాజు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల ప్రవర్తనపట్ల, నియంత్రణ కలిగి ఉండి, మంచి చెడుల ను ముందు గ్రహించి వ్యసనాలు, దురలవాట్లకు లోనుకాకుండా ఉత్తమ పౌరులుగా ఎదగాలి లక్ష్యం వైపు దూసుకెళ్లాలి తల్లిదండ్రులు గర్వపడేలా ఉండాలి అని ఆశీర్వదించారు. ప్రిన్సిపాల్ రాగివాణి మాట్లాడుతూ విద్యార్థు ల చదువును వారి భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారికీ స్కూల్ స్థాయిలోనే వారికి లైఫ్స్కిల్స్ పట్ల అవగహన పెంచడానికి మాస్టర్జీ విద్యా సంస్థలు కషి చేస్తున్నాయి అని, విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగి స్కూల్కు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆశ జ్యోతి , వైస్ ప్రిన్సిపాల్ కే.శ్రీదేవి, ఏవో ఆఫీసర్ కక్కెర్ల నాగరాజు, అధ్యాపక అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో శనివారం హనుమకొండ శరత్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో చేనేత కార్మికుల కోసం ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ మామిడి శంకర్ లింగం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేనేత కార్మికులు, గ్రామస్తులు ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవాలని, శస్త్ర చికిత్స అవసరం ఉన్న వారిని గుర్తించి హన్మకొండలోని శరత్ హాస్పిటల్ లో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ కోరారు.

సమసమాజ స్థాపనే బాబు జగ్జీవన్రామ్కు నిజమైన నివాళి











నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

సమసమాజ స్థాపనే దేశఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్రామ్కు మనమిచ్చే ఘననివాళి అని కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి మంద సంపత్ అన్నారు. జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా కాజీపేట మండలం ఫాతిమా సిద్దార్థ నగర్లోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన సభలో మంద సంపత్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమకారుడు, రాజకీయవేత్త, సంఘసంస్కర్త బీహార్ రాష్ట్రం లో జన్మించిన బడుగు బలహీన వర్గాల ఆశాదీపం జగ్జీవన్ రామ్ జయంతి జరుపుకోవడం చాలా సంతోషం అన్నారు. భారత పార్లమెంటులో 40 సంవత్సరాలపాటు వివిధ పదవుల్లో కొనసాగిన బాబూజీ అతిచిన్న వయసులో కేంద్ర క్యాబినెట్ మంత్రి పదవి నిర్వహించిన తొలి వ్యక్తిగా ఉప ప్రధానిగా పనిచేసిన తొలి దళితబిడ్డగా జగ్జీవన్రామ్ ఖ్యాతి గడించారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమై ఆలిండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. సమాజంలో అంతరాలు లేని సమాజాన్ని నిర్మించి సమసమాజ స్థాపన చేయాలని తన జీవితాంతం పనిచేసిన గొప్ప యోధుడు తొలి దళిత నాయకుడు బాబూజీ అని అన్నారు.

నేటి పాలకులు ముఖ్యంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాజిక అంతరాలు సష్టించి తన రాజకీయ అవసరాల కోసం 3 వేల ఏళ్లనాటి మనుస్మృతిని ప్రాచీన భారత రాజ్యాంగంగా అమలు చేయాలని గత పదేళ్లుగా తన పాలనకాలంలో రాజ్యాంగానికి అనేక విధాలుగా ఆటంకాలు సృష్టిస్తుందన్నారు. మేధావులు, దళితులు వివిధ ప్రజా సంఘాలు ఐక్యమై రాబోవు ఎలక్షన్లలో అలాంటి పార్టీలకు రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కు ద్వారా బుద్ధి చెప్పాలని రాజ్యాంగాన్ని రక్షించి, అన్ని వర్గాల ప్రజలు తమ హక్కుల్ని సాధించుకొని సమసమాజ స్థాపనకు పాటుపడాలని అదే మనం జగ్జీవన్ రామ్ గారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు అర్షం రాంకి, తిక్క సాంబయ్య, అనిల్, మల్లయ్య దయాకర్, సతీష్, రమేష్ పాల్గొన్నారు.

సుబేదారి : భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్రామ్ 117వ జయంతిని హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిని వెలిగించిన అనంతరం డాక్టర్బాబు జగ్జీ వన్రామ్ చిత్రపటానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధశుక్లా, డిఆర్ఓ వైవి.గణేష్, సోషల్ వెల్ఫేర్ డిడి నిర్మల, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ గొప్ప స్ఫూర్తి ప్రదాత : దాస్యం

హనుమకొండ : బాబు జగ్జీవన్ రామ్ బహుజనలకు గొప్ప స్ఫూర్తి ప్రదాత అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని బాలసముద్రం లోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ బాబు జగ్జీవన్రామ్ గొప్ప స్వాతంత్ర సమర యోధుడు, సంఘ సంస్కర్త, గొప్ప రాజకీయవేత్త అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల నుంచి రాజకీయంగా దేశ అత్యున్నత స్థాయి పదవులను చేపట్టడం అందరికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు సంకు నర్సింగ్, మాజీ కార్పొరేటర్లు లక్ష్మీ నారాయణ, యాదగిరి, నాయిమోద్దీన్, బాబురావు, పులి రజినీకాంత్, జనార్ధన్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కనకరాజు, మనోజ్, నాయకులు పరుశురాములు, జానకి రాములు, వీరేందర్, రవీందర్ రావు, చాగంటి రమేష్, విద్యార్థి నాయకులు శ్రీకాంత్, రఘు, రాజశేఖర్, గౌస్ ఖాన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్రామ్ జయంతి సందర్భంగాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జగ్జీవన్ రాం పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త అని భారత పార్లమెంటులో 40 ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడన్నారు. జవహర్లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టారని భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ లో కార్మిక శాఖా మంత్రిగా, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా పనిచేసారన్నారు. దేశంలో ఎన్నో చట్టాలను ప్రవేశపెట్టిన ఘనత బాబు జగ్జీవన్ రాం కె దక్కుతుందని అన్నారు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం మరువలేనిది ఆయన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ఖాన్, మాజీ డిప్యూటీ మేయర్ టి.అశోక్రావు, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, చాడ స్వాతి రెడ్డి, వేముల శ్రీనివాస్, చీకటి శారదా ఆనంద్, మానస రాంప్రసాద్, మామిండ్ల రాజు, గుంటి కుమారస్వామి, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, సుంచు అశోక్,బిన్నీ లక్ష్మణ్, నాయిని లక్ష్మా రెడ్డి, తౌటం రవీందర్, పులి రాజు, జిల్లా మిర్జా అజీజుల్లా బేగ్, డాక్టర్ శ్రవణ్ కుమార్, తోట వెంకటరాజ్ కుమార్, బొమ్మతి విక్రం, నాయకులు నలుబోల సతీష్, వి.రాజు, నల్ల సత్యనారయణ, బంక సంపత్ యాదవ్, పల్లకొండ సతీష్, నల్ల మహాత్మ, అంబేద్కర్ రాజు, డివిజన్ అధ్యక్షులు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నడికూడ : మండలంలోని ఎంపీడీవో కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్రామ్ 117 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్, డిటిసత్యనారాయణ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్దేశ ప్రజలకు గొప్ప స్ఫూర్తి ప్రధాత, గొప్ప స్వాతంత్ర సమర యోధుడు, సంఘ సంస్కర్త, గొప్ప రాజకీయవేత్త అని కొనియాడారు. ఉప ప్రధానిగా సేవలందించారని గుర్తు చేశారు.

బడుగు బలహీన వర్గాల నుంచి రాజకీయంగా దేశ అత్యున్నత స్థాయి పదవులను చేపట్టడం అందరికి స్ఫూర్తిదాయకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది చిట్ల రాజేంద్రప్రసాద్, గోవింద్ నవీన్ కుమార్, దొంతుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి అనుమానాస్పద మృతి

- మరొకరి పరిస్థితి విషమం : వాహనం అదుపుతప్పి ప్రమాదమని పోలీసులు
- గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడం వల్లనే మృతి అని బంధువులు...?



నవతెలంగాణ-హసన్పర్తి

మండలంలోని అనంతసాగర్ గ్రామ శివారు ఎస్సార్ విశ్వవిద్యాలయం సమీపంలోని కోళ్ళ ఫారం ఎదురుగా శుక్రవారం తెల్లవారు ఝామున జరిగిన రోడ్డు ప్రమాదంలోయువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. అయితే ఈ రోడ్డు ప్రమాదం గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడం వల్లనే జరిగినట్లు మృతుని బంధువులు ఆరోపిస్తుండగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన పోలీసులు మాత్రం తెల్లవారు ఝామున నిద్రమత్తులో బండి అదుపుతప్పడం వల్లే జరిగినట్లు చెబుతున్నారు. ఆసుపత్రిలో కోమాలో ఉన్న మ రో క్షతగాత్రుడి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడితే కాని ప్రమాదం జరిగిన పూర్తి సమాచారం వెలుగులోకి రానుంది. వివరాల్లోకి వెళితే... మృతుని కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... వరంగల్ జిల్లా వరంగల్ మండలం ఆరెపల్లికి చెందిన బుర్రి చేరాలు మనుమడు యాద రాకేష్ (24)తల్లి చిన్నతనంలోనే చనిపోవడంతో అమ్మగారి ఇంటి వద్దే చదువుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రఘునాథపల్లికి చెందిన బాలుగు కౌశిక్ తో కలిసి రాకేష్ తన ద్విచక్రవాహనం టీఎస్ 24 జే 1214 నెంబరు గల రాయల్ ఇన్ఫిల్డ్ వాహనంపై ఎల్కతుర్తి వైపుగా వెళుతున్నారు. ఈ క్రమంలో అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయం సమీపంలోని కోళ్లఫారం ముందు కరీంనగర్-హన్మకొండ ప్రధాన రహదారి పక్కనే వీరుప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురికావడంతో రాకేష్ అక్కడికక్కడే మృతిచెందగా కౌశిక్కు తీవ్రగాయాలు కాగా స్థానికులు 108 వాహనంలో నగరంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం కౌశిక్ పరిస్థితి విషమంగా ఉందని బాధితుడి బంధువులు తెలుపుతు న్నారు. ఇదిలాఉండగా వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని వెనక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడం వల్లే ప్రమాదం జరిగి రాకేష్ మృతి చెంది ఉంటాడని మృతుని బంధువులు ఆరోపిస్తుండగా పోలీసులు మాత్రం అదుపుతప్పి ప్రమాదం జరిగినట్లు చెబుతున్నారు. ఏదీ ఏమైనప్పటికి రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన కౌశిక్ పూర్తి ఆరోగ్య స్థితికి చేరకుంటే తప్ప ప్రమాదపరిస్థితిని అంచనా వేయలేమని పలువురు చెబుతున్నారు. ఇన్స్పెక్టర్ సురేష్, ఎస్సై అశోక్, కానిస్టేబుల్ నవీన్లు ప్రమాద స్థలాన్ని పరిశీలించి ఘటన స్థలంలో సేకరించిన వస్తువులను ల్యాబ్కు పంపించారు. మృతుని తాత బుర్రి చేరాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

- కేయూ వైస్ ఛాన్సలర్ తాటికొండ రమేష్
- ఎస్ఎఫ్ఐ -2024 నూతన సంవత్సర డైరీని ఆవిష్కరణ
- కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తాటికొండ రమేష్ అన్నారు ఎస్ఎఫ్ఐ 2024 సంవత్సర డైరీ ని పరిపాలన భవనంలో వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఈ సమాజంలో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలంటే బాగా కష్టపడి చదవాలన్నారు ఈ సమాజంలో పేద మధ్యతరగతి కుటుంబాల ఎదుగుదలకు ప్రధాన కారణం చదువు ఒక్కటేమార్గం అన్నారు చదువుతోపాటు విద్యా ర్థులు ఈ సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయలపై కూడా ప్రశ్నిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ ఉపా ధ్యక్షురాలు పరిమిల, సహాయ కార్యదర్శి జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన దీక్షను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మాజీ సీఎం కేసీఆర్ పిలుపుమేరకు రైతన్నలకు అండగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేపట్టనున్న నిరసన దీక్షకు రైతులు, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఎకరానికి 15,000 రైతు భరోసా, వరికి కనీస మద్దతు ధర 2500, అన్ని పంటలకు క్వింటాలకు 500 బోనస్ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసన దీక్షకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చౌటుపర్తి, ముస్త్యాలపల్లి, రాయపర్తి, నర్సక్కపల్లి గ్రామాలలో 11 కెవి విద్యుత్ లైన్లకు ఆనుకొని ఉన్న చెట్లను తొలగింపు, అలాగే ఇతర మరమ్మత్తులలో భాగంగా శనివారం ఉదయం 7:00 నుండి 9 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ ఏఈ కె.విశ్వప్రసాద్ తెలిపారు.

అక్రమ మద్యం సీజ్ : ఎస్సై హరిత

నవతెలంగాణ-వేలేరు



మండలంలోని పీచర గ్రామంలో గురువారం రాత్రి అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్న వ్యక్తినుండి రూ.50 వేల విలువ గల మద్యం సీజ్ చేసి కేసునమోదు చేసినట్లు ఎస్ఐ హరిత తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ గురువారం రాత్రి పోలీసు సిబ్బందితోకలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పీచరకీ చెందిన బొల్లి రాజు ఎక్కువ లాభాలు పొందాలనే ఉద్దేశంతో అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్న పరిస్థితిని గుర్తించి సోదా చేయగా రూ.50 వేల విలువ గల మద్యం బయటపడిందన్నారు. మద్యంను సీజ్ చే సి కేసు నమోదు చేసామన్నారు. అనుమతులు లేకుండా అక్రమ మద్యం వ్యాపారం చేస్తే కఠినచర్యలుంటాయని హెచ్చరించారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-హసన్పర్తి



స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నియోజకవర్గ ఇంచార్జి సింగారపు ఇందిరని వారి స్వగృహంలో శుక్రవారం కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని కలిసిన వారిలో హనుమకొండ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పింగిళి వెంకట్రాంనర్సింహారెడ్డి, హసన్పర్తి పీఏసీఎస్ మాజీ చైర్మెన్లు తోకల లక్ష్మారెడ్డి, మేడిపల్లి మదన్గౌడ్, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్, మండల యూత్ అధ్యక్షుడు సౌరం కిరణ్తేజ, మాజీ సర్పంచ్లు బండ జీవన్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్రెడ్డి

నవతెలంగాణ-గీసుగొండ



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అఖండ మెజార్టీతో నాయకులు, కార్యకర్తలు గెలిపించుకునేందుకు సైనికుల్లా పనిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్రెడ్డి అన్నారు. మండలంలోని పీఎస్ఆర్ గార్డెన్లో ఏర్పాటుచేసిన చేరికల కార్యక్రమంలో పాల్గొని చేరినవారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం టెక్స్టైల్ పార్కులో పని చేస్తున్న తెలుగు వాళ్లకు 8 గంటలు పని అయ్యే విధంగా కృషి చేసినందుకు వారు తెలుగు కార్మికులు ఎమ్మెల్యే ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ గ్రామాన టిఆర్ఎస్ పార్టీ ఖాళీ చేయడమే మన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ నాయకులతో అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అఖండ మెజార్టీతో మన అభ్యర్థిని గెలిపించుకునే బాధ్యత మనదే అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి, మాధవరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ప్రసాద్,నాగారం స్వామి కూసం రమేష్, పిసాల రాజేశ్వరరావు, ప్రవీణ్,రవి, కుమార్, కొమురయ్య, చేరాలు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమను కాపాడాలి


నవతెలంగాణ-హన్మకొండ



సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమను సంక్షోభం నుండి కాపాడేందుకు నేతన్నలను ఆదుకునేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని తెలంగాణ చేనేత కార్మికసంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. గత రెండు మాసాలుగా సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ స్తంభించిపోవడం , నేతన్నలకు ఉపాధి అవకాశాలు లేక అత్యంత దుర్భరంగా జీవిస్తూ ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు అత్యంత బాధాకరమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి బతుకమ్మ చీరల, ఇతర బకాయిలు రూ.270 కోట్ల ు విడుదల చేయాలని, విద్యుత్ సబ్సిడీనీ యధావిధిగా కొనసాగించాలన్నారు. గత ప్రభుత్వం అమలు జరిపిన చేనేతకు చేయూత లాంటి పథకాలను తిరిగి అమలు పరచాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా బాల్ సింగ్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా బానోతు బాల్ సింగ్‌ను నియమిస్తూ శుక్రవారం జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నియామక పత్రాన్ని డిసిసి కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, వగలబోయిన యాదగిరి గౌడ్, లక్ష్మీనారాయణ, బిక్షపతి, బిక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా కావ్యశ్రీ

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్



జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా పిన్నింటి కావ్య శ్రీ రెడ్డిని నియమిస్తూ జిల్లా పార్టీ అధ్యక్షులు ప్రతప్ రెడ్డి నియామక పత్రాన్ని శుక్రవారం డిసిసి కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కావ్య శ్రీ మాట్లాడుతూ కొమ్మూరి ప్రతాపరెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు తదితరులకు కతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివద్ధికి కషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నూకల బాల్రెడ్డి, పెన్నింటి నారాయణరెడ్డి, విద్యానాథ్,, మాసంపేట రవీందర్ రెడ్డి, దడిగే రమేష్, క్రాంతి, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు లేక జీపీ కార్మికుల వెతలు

- ఐదు నెలలుగా నిరీక్షణ
- అప్పుల ఊబిలో కుటుంబాలు
- ఆందోళన బాట పట్టనున్న పంచాయతీ కార్మికులు



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

పంచాయతీ కార్మికులు, సిబ్బంది బతుకులు అగమ్యగోచరంగా మారాయి. తెల్లవారుజామునే రోడ్లపైకి వచ్చి మురుగు అనుకోకుండా చెత్తాచెదారాన్ని శుభ్రం చేస్తున్నా వేళకు జీతాలు అందడం లేదు. పెరిగిన నిత్యావసరాలతో పూట గడవడమే కష్టంగా మారిందని, కొన్ని నెలలుగా కనీస జీతాలు రాకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత డిసెంబర్ నుంచి నేటి వరకు జీతాలు రాక 5నెలలుగా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నారు.

చిల్పూర్ మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో బిల్ కలెక్టర్లు, కారోబార్లు, వాటర్ మెన్, కంప్యూటర్ ఆపరేటర్లు, కమోటీ, స్వీపర్లు పని చేస్తున్నారు. వీరంతా నాల్గవ తరగతి ఉద్యోగుల కంటే ధీనమైన పరిస్థితిలో జీవనం సాగిస్తున్నారు. బిల్ కలెక్టర్లు, కారోబార్లు మినహాయిస్తే మెజార్టీ పారిశుధ్య పనులు చేసే వారు దళిత కుటుంబాలకు చెందిన వారే. అనేక సేవలు గ్రామ పంచాయతీ చేస్తున్నప్పటికీ తమ కష్టాన్ని గుర్తించడం లేదని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వ నిబం ధనల ప్రకారం పారిశుద్ధ్య కార్మికుడికి నెలకు రూ. 18 వేల జీతం ఇవ్వాలి. కానీ ఇదెక్కడా అమలు కావడం లేదు. ప్రతీ పంచా యతీలో పని చేసే సిబ్బంది, కార్మికులకు రూ. 3వేల నుంచి మొ దలుకొని రూ. 9వేల5వందల వరకు మాత్రమే చెల్లిస్తున్నారు. ఇచ్చేది తక్కువ జీతమే అయినా నెలనెలా ఇవ్వడం లేదని, ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని పలువురు వాపోతున్నారు. మండలంలోని 17 పంచాయతీల్లో 134మంది వివిధ పనులు చేస్తుంటారు. వీరంతా జీతాల కోసం పడిగాపులు కాస్తున్నారు. పంచాయతీలు ప్రతి బిల్లునూ ట్రెజరీ ద్వారానే చె ల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఆర్థిక శాఖ నుంచి సరైన మార్గ దర్శకాలు జారీ చేయకపోవడంతో నెలలుగా చెక్కులు విడుదల కావడం లేదు. ఒక్కో పంచాయతీలో కనీసం రూ.లక్షల రూపా యల విలువ చేసే బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. జీతాలు ఇవ్వ లేని పరిస్థితిలో పంచాయతీలు ఉన్నాయంటే అర్థం చేసుకోవ చ్చు. జీతాల కోసం పంచాయతీ కార్మికులు అధికారుల చుట్టూ తిరగలేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు సైతం సమాధానం చెప్పలేక మొహం చాటేస్తున్నారని అంటున్నారు. ప్రభుత్వాలు మారినా తమ బతుకులు బాగు కావడం లేదని, తమ కష్టాన్ని గుర్తించి జాప్యం చేయకుండా సకాలంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

అప్పులు చేస్తున్నాం : జీడి ఆనందం, కారోబార్ సంఘం మండల అధ్యక్షుడు



ఉదయం నుంచి సాయంత్రం వరకు పంచాయతీల్లో పనులు చేస్తున్నాం. కానీ జీతాలు మాత్రం సకాలంలో రావడం లేదు. పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక పోతున్నాం. కుటుంబ పోషణ భారంగా మారింది. రేషన్ బియ్యంతో కాలం నెట్టుకొస్తున్నాం. ప్రతి నెలా క్రమం తప్పకుండా జీతాలు వస్తే బాగుంటుంది. ప్రభుత్వం ఆదిశగా చొరవ తీసుకోవాలి.

5నెలలుగా జీతాలు లేవు : గుగులోత్ రతన్ సింగ్, సంఘం ప్రధాన కార్యదర్శి



చాలీ చాలని వేతనాలు, ఆపై పెండింగ్ లో ఉండడంతో కుటుంబాలు గడవటం ఇబ్బందిగా అనిపించినా, జీతాలు రాకపోతాయానే ఆశతో పొద్దున్నే గ్రామాల్లో సేవలు అందిస్తున్నాం. 5నెలలుగా జీతాలు లేవు. పూట గడవక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దయతో పంచాయితీ కార్మికులను ఆదుకోవాలి

జీతాలు చెల్లించాలి : గూడూరి భాస్కర్, గౌరవ అధ్యక్షులు, చిల్పూర్



పంచాయతీ కార్మికులు, సిబ్బంది పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి. ప్రభుత్వం పారిశుధ్య కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదు. కడుపు చేత పట్టుకొని గ్రామాలను శుభ్రం చేస్తారు. వారిని ఉపవాసం ఉంచితే ఎవరికీ మంచిది కాదు. ఆందోళనకు దిగే పరిస్థితి తప్పేటట్లు లేదు.

అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన 'జగ్జీవన్ రామ్'

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్



ఉత్తమ భారత పార్లమెంటేరియన్‌గా, భారతదేశ ఉప ప్రధానిగా పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ బడుగు బడుగు బలహీన వర్గాలే కాకుండా అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం కషి చేశాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. బాబు జగ్జీవన్‌రావ్ 116వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గహం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పిసిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగా ల కళ్యాణి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రామచంద్రం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర, కట్ట కష్ణ, కష్ణ స్వామి, మాజీ కౌన్సిలర్ మేడే శ్రీనివాస్ పాల్గొన్నారు.

విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్



ఓ వైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అని దళిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకోల యాదగిరి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ చేపూరి చిరంజీవి, జనసేన నియోజక వర్గ ఇంచార్జీ గాదె పద్మ కొనియాడారు. శుక్రవారం జగ్జీవన్ 117జయంతి సందర్భంగా ఆయ న చేసిన సేవలను కొనియాడారు. సాంఘీక సమానత్వం, అణగారిన వర్గా ల కోసం చివరి శ్వాస వరకు కషి చేసిన జగ్జీవన్ రామ్‌కు భారతరత్నతో గౌరవించాలన్నారు. సింగపురం వెంకటయ్య, సున్నం యాదగిరి, ఏలీయా, గాదె శ్రీధర్, గుర్రం నవీన్, శ్రీనివాస్, వసంత్, ప్రత్యుష్, సాయి, పాషా, తదితరులు పాల్గొన్నారు.

ఓటమి ఎరుగని ధీరుడు బాబూ జగ్జీవనుడు : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-లింగాలఘనపురం

హక్కులను రూపొందిచిన రైటర్ అంబేద్కర్ ఐతే, ఆ హక్కులు చట్టరూపం దాల్చేలా పోరాడిన ఫైటర్ బాబు జగ్జీవన్ రామ్ అని, ఓటమి ఎరుగని ధీరుడని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రంలోని నెల్లుట్ల గ్రామంలో బాబూ జగజీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నల్ల ఉపేందర్ మాదిగ అధ్యక్షత వహించగా ఉపేంద్ర మాదిగ, ఎంఎస్పి జనగామ జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు నల్ల లాజర్ మాదిగ మాట్లాడారు. ఈకార్యక్రమంలో, సతీష్, రమేశ్, కుమార్, రాజు తదితరలు పాల్గొన్నారు.

ఘనంగా జగజీవన్ రావ్ జయంతి

నవతెలంగాణ-కొడకండ్ల



బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలను పురస్కరించుకొని మండలంలోని రామవరం గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్‌నాయక్ మాట్లాడుతూ బాబు జగజీవన్ రావు సేవలను కొనియాడారు. జిల్లా నాయకులు సోమ నరసయ్య పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, పట్టణ అధ్యక్షులు ముసలం రవీందర్, రామవరం గ్రామం పార్టీ నాయకులు నక్క సారయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బత్తుల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్, శ్రీకాంత్, నాగరాజు పాల్గొన్నారు.

దేశ సంస్కరణకు కృషి చేసిన మేధావి జగ్జీవన్‌రామ్

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రపంచ మేధావి అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 117 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు కంత్రి సత్తయ్య. ఉపాధ్యక్షులు మల్యాల బాల్ నరసయ్య, మాజీ సర్పంచ్ గంధ మల్ల ఇస్తారి, గౌడ సంఘం నాయకులు వానబోయిన వెంకటేష్ గౌడ్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు తేలు కంటి శ్రీనివాస్, పైసా రాజశేఖర్, తమ్ముడి మహేందర్, మంచాల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడ కాంగ్రెస్ సభను జయప్రదం చేయాలి

- నియోజక వర్గ అభివృద్ధి కోసం పార్టీలో చేరాను
- కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే కడియం, నియోజక వర్గ ఇంచార్జీ ఇందిర



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

హైదరాబాద్ తుక్కుగూడలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని స్టేషన్ ఘన పూర్ కాంగ్రెస్ నేత, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర కోరారు. నియోజక వర్గ కేంద్రంలో ఇందిర నివాసంలో శుక్రవారం సభకు పార్టీ శ్రేణులను తరలించేందుకు సమాయత్త సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కడియం మాట్లాడుతూ ఈసభకు సోనియాగాంధీ రాహుల్ గాంధీ ప్రియాంకగాంధీ, మల్లికార్జున ఖర్గే జాతీయ నాయకులు హాజరుకానున్నారని, లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మేనిఫెస్టోను ప్రకటిస్తారని అన్నారు. దేశానికి సూచిక, సంకేతంగా ఈ సభ ప్రత్యేకత అన్నారు. నియోజకవర్గం పరిధిలో 45వందల పార్టీ శ్రేణులను తరలించే దిశగా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనుకోని రీతిగా, పార్టీ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ లోకి వచ్చానని,కొత్త, పాత తేడా లేకుండా అందరినీ కాపాడుకుంటానని, ప్రతీ ఒక్కరికీ తగు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడంలో అందరం కలిసికట్టుగా ముందుకు నడవాలని, అధికారంలో గల పార్టీతో నియోజకవర్గ అభివద్ధి సాధ్యపడుతుందని కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఇందిర మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గంలో బలంగా ఎదుగుతుందని, ఎవ్వరూ ఏలాంటి తారతమ్యాలు లేకుండా పార్టీ బలోపేతానికి పాటు పడాలని, తుక్కు గూడ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోకవర్గ, మండల స్థాయి నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు పునరంకితమవుదాం

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-జనగామ

డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆశేషాధనకు ప్రతి ఒక్కరం పునరంకితమవుదాం అని స్థానిక ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులు, ప్రథమ దేశ ఉప ప్రధాని దేశానికి చేసిన సేవ స్లాంగ నియమన్నారు. మహనీయుల సేవలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు తిప్పారపు విజయ్, భార్గవ్, రవీందర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ, టీపీసీసీ నిర్ణయమే శిరోధార్యం

- ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ చిరంజీవి



నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఏఐసీసీ, టిపిసీసీ నాయకత్వం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి విషయంలో తీసుకున్న అధిష్టాన నిర్ణయమే శిరోధార్యంగా భావిస్తున్నామని కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ చేపూరి చిరంజీవి అన్నారు. శుక్రవారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ నియమ, నిబంధనలకు అనుగుణంగా తామంతా పని చేస్తున్నామని అన్నారు. ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ జెండా భుజాన వేసుకుని పార్టీ ఏ పిలుపునిచ్చిన విధేయతతో పార్టీ తరపున పని చేస్తున్నట్లు తెలిపారు. తన వ్యక్తిగతంగా 2014, 2018, 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే టిక్కెట్టు కోసం ప్రయత్నం చేసినట్లు గుర్తు చేశారు. అవకాశం వచ్చినా, రాకపోయినా కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి పనిచేస్తానని అన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాని కావడమే లక్ష్యంగా క్షేత్ర స్థాయిలో అందర్నీ కలుపుకొని కలిసికట్టుగా శ్రమించి కాంగ్రెస్ గెలుపు కోసం పోరాడతామని అన్నారు. ఇటీవల జరిగిన పరిణామాలలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీలోకి రావడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కడియం కావ్య అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ, జరగబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తంచేశారు. పార్టీ కోసం పని చేసే ప్రతీ కార్యకర్తకు అండగా నిలిచి, తగు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, ఇల్లందుల బాబు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు, డీసీసీ డైరెక్టర్ చింత ఎల్లయ్య, యూత్ నాయకులు బలపాక శ్రీనివాస్, మారపాక వసంత్, నలిమెల ఏలీయా, జక్కుల రాజయ్య, సున్నం యాదగిరి , తాటికొండ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు ద్రోహం చేస్తున్న 'ముఖ్యమంత్రి'

- అవకాశవాది కడియం : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ లింగాలఘనపురం

మాదిగల ప్రోద్భలంతోనే రాజకీయంగా ఎదిగానని ప్రగల్భాలు పలికిన సీఎం రేవంత్ రెడ్డి, మాదిగలను రాజకీయంగా అణిచివేతకు గురి చేయడం అన్యాయమని దశాబ్దాల తరబడి పార్టీని నమ్ముకుని కష్టపడ్డ కార్యకర్తల రాజకీయ భవిష్యత్తును సమాధి చేసేలా ద్రోహం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రకటించిన పార్లమెంట్ స్థానాల్లో మాదిగలకు స్థానం కల్పించనందుకు శుక్రవారం ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నెల్లుట్లలో జనగామ - సూర్యాపేట జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి రాస్తారోకో చేపట్టారు. ఎంఎస్పీ మండల ఇంచార్జి నర్సింగ రవి మాదిగ అధ్యక్షత వహించగా ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు నల్ల లాజర్ మాదిగతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. దళితుల్లో 20 శాతం గళ్ళ మాలలకు రెండు సీట్ల కేటాయించి, ఊరుకొక్కరు లేని బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చిన రేవంత్ రెడ్డి, దళితుల్లో 75శాతం పైగా ఉన్న మాదిగలకు ఒక్క సీటు కల్పించకుండా తీరని అన్యాయం చేశారని అన్నారు. పదవుల కోసం కండువాలు మార్చే రాజకీయ అవకాశవాది కడియం శ్రీహరి మందకష్ణపై మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఏద్దేవా చేశారు. మూడు ఎస్సీ రిజర్వుడ్ స్థానాల్లో రెండు పార్లమెంట్ స్థానాలు మాదిగలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నల్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నేతలు నల్ల స్వామి మాదిగ, యాదగిరి మాదిగ, కుమార్ మాదిగ, అంజయ్య మాదిగ, సతీష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జన జాతర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే జన జాతర బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కషి చేయాలని మాజీ శాసనసభ్యులు, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి జన జాతర పోస్టర్ను ఆవిష్కరించి ప్రతాప్ రెడ్డి మాట్లాడారు. బూత్ లెవెల్ ఏజెంట్లు ఈ విషయంలో ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ ఇన్చార్జి భవానీ రెడ్డి, చామల అనిల్, ఇతర పట్టణ నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లో చేరిన 'గుర్రం'



నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు జిల్లా సీనియర్ నాయకులు, లింగాలగణపురం పిఎసిఎస్ డైరెక్టర్ గుర్రం బాలరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కషి చేస్తానని, అధిష్టానం ఏ బాధ్యత అప్పగించినా శిరసా వహిస్తానని పేర్కొన్నారు. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు అహర్నిశలు పనిచేస్తామన్నారు. మొదటి నుండి ఏ పార్టీలో ఉన్నా మాజీ మంత్రి, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరికి అత్యంత సన్నిహితుడన్న విషయం అందరికీ తెలిసిందే.

కష్టపడిన కార్యకర్తలకు సముచిత స్థానం



నవతెలంగాణ-లింగాలఘనపురం

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మొదటి నుంచి కష్టపడి పని చేసిన కార్యకర్తలకు పార్టీ సముచితమైన స్థానం కల్పించాలని పార్టీ ఓబిసి మండల అధ్యక్షుడు రమేష్ అన్నారు. శుక్రవారం మండలం లోని పటేల్‌గూడెం గ్రామంలో కరుడుగట్టిన పటేల్ గూడెం కాంగ్రెస్ సైన్యం ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షుడు బండ రమేష్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకి,10 యేండ్ల నుండి పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం,వారికి ప్రాధాన్యత పై చర్చ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిరమ్మ సూచనల మేరకు పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం అనుసహరించాల్సిన వ్యూహాలు, విధి విధానాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ మత్రి ఆశీర్వచనాలు

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సోమలనాయక్ కుమారుని రిసెప్షన్ వేడుకలు శుక్రవారం జరిగాయి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అలాగే మండలంలోని మొద్రాయి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బొబ్బిలి కోమలత భర్త కనకయ్య కాల్ విరిగి మంచంపట్టాడు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి వెంట ఈజిఎస్ డైరెక్టర్ యాకయ్య మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ, మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ దీకొండ వెంకటేశ్వరరావు, ముఖ్యనాయకులు ఉన్నారు.

పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడి ఆశీర్వచనాలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగామ జిల్లా పెరిక సంఘం అధ్యక్షులు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం సాయంత్రం పెరిక సంఘం బచ్చన్నపేట అధ్యక్షుడు లేట్ మంచాల అమత వెంకటేశ్వర్ల చిన్న కుమారుడు మంచాల వినయ్ శ్వేత రిసెప్షన్ శ్రీనిధి గార్డెన్స్‌లో జరిగింది. జనగామ జిల్లా పెరిక సంఘ పురగిరి క్షత్రియ అధ్యక్షులు ముత్తినేని వెంకటరమణ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఉపాధ్యక్షులు ఈర్ల శివ రాములు, యూత్ అధ్యక్షుడు మల్యాల హరినాథ్ పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడికి సన్మానం



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల నూతన అధ్యక్షుడిగా నియమితులు అయిన నూకల బాల్ రెడ్డిని శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జనగామ నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ శ్రీ జంగిటి నరేష్ సన్మానించి అభినందనలు తెలిపారు.

నీటి ఎద్దడికి చర్యలు చేపట్టిన అధికారులు

నవతెలంగాణ-గూడూరు



వేసవిలో నీటి ఎద్దడి నివారణకు మండలాధికారులు చర్యలు చేపట్టారు శుక్రవారం మండలంలోని బ్రాహ్మణపల్లి ,మచ్చర్ల, ఉట్ల గ్రామాలలో మండల స్పెషల్ ఆఫీసర్ మంకిడి ఎర్రయ్య, ఎంపీడీవో ఈ వీరస్వామి, ఎంపీఓ చంద్రమోహన్ లు పర్యటించారు ఈ పర్యటనలో ఆయా గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యామ్నాయంగా పురాతన బావులు గతంలో నీటి ఎద్దడి నివారణకు వేసవిలో ఉపయోగించిన భావులను పరిశీలించారు మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటిని సద్వినియోగం చేసుకునే విధంగా దుర్వినియోగం చేయకుండా ప్రజలకు అవగాహన పెంపొందించాలని అన్నారు వేసవిలో ప్రజలందరికీ సురక్షిత నీటిని అందించడం కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు వారి వెంట గ్రామ కార్యదర్శిలు రమేష్, రేఖ , రమేషులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-బయ్యారం



రానున్న పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సీఆర్పీఎఫ్ పోలీసులు, బయ్యారం పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్ళ వద్ద, పోలింగ్ కేంద్రాల ప్రాంతాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మౌలానా మాట్లాడుతూ..రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈ ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళన చెందకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అనిల్, రాము, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన కవిత

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రానికి చెందిన మద్ది వెంకటేశ్వర్లు బుజ్జమ్మ కుమారుడు వినోద్ కుమార్ కోడలు నవ చైతన్య వధూవరులను బారాస జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత ఆశీర్వదించారు. శుక్రవారం రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు.

నేడు ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రవేశ పరీక్ష

వందేమాతరం ఫౌండర్ రవీంద్ర

నవతెలంగాణ-తొర్రూరు

వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నితిన్ భవన్లో వచ్చే విద్యా సంవత్సరం 10వ తరగతి ప్రభుత్వ విద్యార్థులకు ఈనెల 6న ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని వందేమాతరం ఫౌండర్ రవీంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 31 రోజులపాటు నిర్వహించే ఈ ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో ప్రవేశ పరీక్షలో ఎంపిక అయిన విద్యార్థులకు ఈనెల ఏప్రిల్ 23న శిక్షణ శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న ప్రభుత్వ విద్యార్థులు ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి సమాచారం కోసం 9177148158 నంబర్ ను సంప్రదించాలని అన్నారు.



బెస్ట్ సింగర్ నేషనల్ అవార్డు అందుకున్న నరేష్

నవతెలంగాణ-నెల్లికుదురు

తన గాత్రానికి బెస్ట్ సింగర్ నేషనల్ అవార్డు దక్కిందని అవార్డు గ్రహీత బాసంపల్లి నరేష్ అన్నారు.మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన బాసంపెల్లి నరేష్ హైదరాబాదులోని బిర్లా మందిర్ ఆడిటోరియంలో జరిగినగద్దర్ యాద సభలో ప్రపంచ జానపదదినోత్సవాన్ని పురస్కరించుకొని నటుడు ప్రొడ్యూసర్ అంబిక కష్ణచేతులమీదుగాబాసంపెల్లి నరేష్ బెస్ట్ సింగర్ నేషనల్ అవార్డును అందుకున్నారనిశుక్రవారంవిలేకరుల సమావేశంలో తెలిపారు.అనంతరం నరేష్ మాట్లాడుతూతనకు పది సంవత్సరాల వయసు నుండిపాటలు పాడుతూ వివిధ నాటకాలలోపాల్గొన్నానని,తన గాత్రంతోచాలామందిని మెప్పించానని అన్నారు.తనగాత్రానికి భవిష్యత్తులోసినిమాలలో టీవీ షోలలోఅవకాశాలురావాలని కోరారు.ఈఅవార్డు కార్యక్రమంలోనరేష్ తల్లిదండ్రులుబాసంపల్లి వెంకన్న సారమ్మ,రాజు, స్రవంతి,తన భార్య మౌనిక కూతురు సహస్ర లుపాల్గొన్నారు. నా గాత్రాన్ని ప్రోత్సహించాలనుకునేవారు,ఒక అవకాశం ఇవ్వాలనుకునేవారు,గాత్రం ప్రతిభరెండుఉన్నబాసంపల్లి నరేష్ కి అవకాశం కల్పించాలని గ్రామస్తులు కోరారు.ఆకాశం ఇవ్వాలనేవారు



9550077518 నెంబర్ కి ఫోన్ చేయాలని కోరారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

వైస్ ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన రాజు

నవతెలంగాణ-పెద్దవంగర

వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని వైస్ ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన రాజు యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని అవుతాపురం గ్రామంలో జన వికాస ఆధ్వర్యంలో, వెలపాటి సులోచన దేవి తన భర్త రాంరెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ సర్పంచ్ సలిదండి మంజుల తో కలిసి వైస్ ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన సులోచన దేవి చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జన వికాస కో ఆర్డినేటర్ శైలజ, శోభ రాణి తదితరులు పాల్గొన్నారు..

బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా మదన్ లాల్

నవతెలంగాణ నెల్లికుదురు

బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని రత్తిరాంతండా గ్రామానికి చెందిన ఎంపీటీసీ మదన్ లాల్ ను ని నియమించినట్లు కేంద్ర మంత్రి,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి,బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ ఉత్తర్యులు జారీ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా నేను చేసిన పోరాటాలు అలాంతే బీజేపీ పార్టీ నుంచి జిల్లా నుంచి ఏకైక ఎంపీటీసీగా గెలుపొందిన నాటినుంచి ప్రజా సమస్యలు, విద్యార్థి నిరుద్యోగుల సమస్యల పైన చేస్తున్న పోరాటాన్ని గుర్తించి నన్ను రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. అలాగే రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కోసం పని చేసి పార్టీనీ అధికారంలో వచ్చే విధంగా తెలంగాణ ప్రజలను పార్టీ వైపు వచ్చేలా చేస్తా అదేవిధంగా ఎంపీ ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా పనిచేస్తానన్నరు. తన నియామకానికి సహకరించిన బీజేపీ జాతీయ కార్యదర్శి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్,బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ప్రేమేందర్ రెడ్డి, ప్రదీప్ రావు, కాసం వెంకటేశ్వర్లు, హన్మకొండ మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, మానుకోట జిల్లా అధ్యక్షులు వైవి రావుకి కృతజ్ఞతలు తెలిపారు.

మోడి ప్రభుత్వాన్ని గద్దె దించడమే జగ్జీవన్‌రామ్‌కు ఇచ్చే నివాళి



సీపీఎం అధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి













నవతెలంగాణ-గార్ల

బీజేపీ, మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ కు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలను శుక్రవారం స్థానిక నెహ్రూ సెంటర్ లో సిపిఎం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ రక్షణ మంత్రిగా బాబూ జగ్జీవన్‌రామ్ వేసిన బాటలు దేశాన్ని సురక్షితంగా ఉంచాయని, రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని అన్నారు. కానీ నేడు బిజెపి జగ్జీవన్‌రామ్ ఆశయాలకు తిలోదకాలు ఇస్తుందని సామాజిక న్యాయాన్ని, రాజ్యాంగాన్ని, లౌకికతత్వాన్ని, ప్రజాస్వామ్యా పరిరక్షణకై పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు.బాబు జగ్జీవన్ రామ్ తన పదవులను సామాజిక న్యాయాన్ని కాపాడటానికి వినియోగించారని,చిన్న వయసు లోనే కుల వివక్షతను ఎదుర్కొన్న ఆయన చివరి వరకు అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసంఅహర్నిశలు కషి చేశారని తెలిపారు. ఆయన రాజ్యాంగ విలువల మూల సూత్రాలను నేడు బిజెపి, మోడీ పాలనలో నాశనమవుతున్నాయని పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో 400సీట్లు ఇస్తే రాజ్యాంగాన్నే మార్చేస్తామని బిజెపి నేతలు బహిరంగంగా ప్రకటిస్తున్నారని, రాజ్యాంగం ప్రమాదంలో పడిందని చెప్పడానికి ఇదొక ఉదాహరణ అని తెలిపారు. తదేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికతత్వాన్ని, సామాజిక న్యాయాన్ని కాపాడుకోవాలంటే బిజెపిని గద్దె దించాల్సిన బాధ్యత మనందరి పై ఉందని చెప్పారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు,అంబటి వీరాస్వామి,షేక్ బాజీ,అలవాల.రామకష్ణ,సంగు నాగరాజు,కుంట రామకష్ణ, బిక్షం, శ్రీను, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

పురప్రముఖుల అధ్వర్యంలో నివాళులు

భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని పురస్కరించుకొని మండల పుర ప్రముఖుల అధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్ లో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ దేశానికి, ప్రజలకు చేసిన కషి ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పల్లెబోయిన లింగయ్య, శ్రీనివాస్, మురళి తారక రామారావు మాగం లోకేష్, గంధసిరి వీరన్న, గంగావత్ శ్రీనివాస్,కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

గూడూరు : బాబు జగ్జీవన్‌రావు జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు చిత్రపటానికి పూలమానాలు వేసే నివాళులర్పించారు జీవన్ రావు చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరస్వామి, ఎంపీ ఓ చంద్రమోహన్, సూపరింటెంట్ కరణ్ సింగ్ ఈజీఎస్ ఏపీవో బన్సీలాల్ సిబ్బంది పాల్గొన్నారు.

తొర్రూరు : కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కషి చేసిన బడుగు, బలహీన వర్గాల నాయకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని మాజీ టీపిసిసి సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,జిల్లా నాయకులు అనుమాండ్ల తిరుపతిరెడ్డి లు అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ల అధ్వర్యంలో దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. పాలకేంద్రం లోని బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం నిరంజన్ రెడ్డి, తిరుపతి రెడ్డి లు మాట్లాడుతూ.... దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. తరతరాలుగా సామాజిక, ఆర్థిక వివక్షకు గురవుతున్న దళిత సమాజ అభివద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతున్నదని స్పష్టం చేశారు. సామాజిక, ఆర్థిక రంగాల్లో దళితుల ఆత్మగౌరవాన్ని అత్యున్నతంగా నిలిపేందుకు ప్రభుత్వం చిత్త శుద్ధితో కషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,కౌన్సిలర్ నర్కూటి గజానంద్, నాయకులు అచ్చిరెడ్డి, జలకం శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, కొమరయ్య, బిక్షం గౌడ్,జాటోత్ రవి నాయక్, వెంకట్ రెడ్డి, ధరావత్ సోమన్న, బాలకష్ణ, తాళ్ల పెల్లి రమేష్ గౌడ్, కుషాల్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండల తెలంగాణ రాష్ట్ర యువజన అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది . తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండలం అధ్యక్షుడు వల్లందాస్ రవి మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల కోసం అలుపెరుగని కషిచేసిన సంఘసంస్కర్త స్వతంత్ర సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని గొప్ప పరిపాలతక అధ్యక్షుడు అగ్రవర్ణ ఆధిపత్య ఆగడాలను దిక్కరించిన భారత స్వప్నం నిమ్న వర్గాల అభివద్ధికి అహర్నిశలు కషి చేసిన మహానుభావుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్. అని కొనియాడారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షుడు మందుల కష్ణమూర్తి,రాష్ట్ర నాయకులు పందుల సంజీవ , వర్కింగ్ ప్రెసిడెంట్ ఏల్పుగొండ ఏలియా , మండల ప్రధాన కార్యదర్శి నాగేల్లి శ్రీను , ఉపాధ్యక్షులు గద్దలయాక స్వామి , సీనియర్ నాయకులు సోమారపు మదర్, రాష్ట్ర నాయకుడు పోలేపాక శంకర్ , సీనియర్ నాయకులు కాటం రాంరెడ్డి దండు శ్రీను , ఈసంపల్లి మల్లయ్యకాత్రపల్లి ఎక్స్ సర్పంచ్ జల్లె సుమలత రవీందర్ మిట్ట గడుపుల తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : మండలంలోని మునిగల వేడు గ్రామంలో బాబు జగ్జీవన్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించినట్లు సిపిఎం మండల నాయకుడు ఈ సంపల్లి సైదులు తెలిపాడు. బాబు జగ్జీవన్ రావు జయంతిని శుక్రవారం నిర్వహించారు సందర్భంగా సిపిఎం మండల నాయకులు మాట్లాడుతూ సమరయోధుడు నేటి సమాజంలో నా కుల్లు కుట్ర చెత్త నీచ రాజకీయ నాయకుల కంటే ఒక కట్టుబాటు పట్టుదల నిక్కర్షైన నాయకుడు న్యాయపోరాటం ప్రజల కోసం ప్రాణాలను సైతం వదిలేసి ప్రజలే నాకు ప్రాణం అని అణచివేత అవమానాన్ని అంటరానితనాన్ని సమూలంగా మార్పు తీసుకురావాలని అనేక పోరాట రూపాలను నెలకొల్పిన ఒక గొప్ప మహానుభావులలో బాబా జగ్జీవన్ రావు తనదైన పాత్ర నిర్వహించడంలో తనను చరిత్రలు మరువలేని నాయకుడని గొప్ప సామాజిక ఉద్యమకారుడు అని ఆయనను కొనియాడారు. భవిష్యత్తు యువతీ యువకులు బాబు జగ్జీవన్ రావ్ బాటలో వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో మన వంతు పాత్రగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగరాజు ముత్తయ్య వెంకన్న పవన్ సంగీత అనసూర్య జ్యోతి బరిపాటి పల్లవి లక్ష్మీ ఎల్లమ్మ ఇద్దమ్మ పద్మ వెంకటమ్మ భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి : బడుగు జీవుల ఆత్మగౌరవం కోసం,కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కషి చేసిన బడుగు, బలహీన వర్గాల నాయకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని కాంగ్రెస్ నాయకులు సేను రాజేష్, మార్త శ్రీనివాస్ లు అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని అంబేత్కర్ సెంటర్ వద్ద దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. తరతరాలుగా సామాజిక, ఆర్థిక వివక్షకు గురవుతున్న దళిత సమాజ అభివద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతున్నదని స్పష్టం చేశారు. తద్వారా సామాజిక ఆర్థిక రంగాల్లో దళితుల ఆత్మగౌరవాన్ని అత్యున్నతంగా నిలిపేందుకు ప్రభుత్వం చిత్త శుద్ధితో కషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రొయ్యల అశోక్,బానోత్ కిషన్ నాయక్,కందగట్ల వెంకన్న, పొల్దాస్ యాకయ్య,నెమ్మది ఉపేందర్ పాల్గొన్నారు.

మరిపెడ : మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ఎడెల్లి వెంకటేష్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, గొప్ప సంఘసంస్కర్త,రాజకీయ మేధావి, మాజీ ఉప ప్రధాని, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కషి చేశారని గుర్తు చేశారు. అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి గా సమర్థవంతంగా పనిచేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక 11వ వార్డ్ కౌన్సిలర్ ఎడెల్లి పరశురాములు, ఎడెల్లి సైదులు, యూత్ ప్రధాన కార్యదర్శి ఎడెల్లి అశోక్, కోశాధికారి ఇరుగు హరీష్, యూత్ సభ్యులు భాషిపంగు మల్సూర్, భాషిపంగు రాకేష్, మోహన్, రంజిత్, రవికాంత్, గణేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో...

మరిపెడ మండల కేంద్రంలోని కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో భారత ఉప ప్రధాని గొప్ప సంస్కరణ వాది డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి ఉత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు తప్పెట్ల విజయ్, పట్టణ నాయకులు గంగుల వెంకటేష్, మండల కమిటీ సభ్యులు నవీన్, వికాస్, వినయ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ వసతుల లేమి..!

నవతెలంగాణ-దంతాలపల్లి

గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధిని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకంలో పనిచేసే కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని నిర్దేశించినప్పటికీ.. ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదు. గతంలో కూలీలు ఉపయోగించే పరికరాలు గుణపం, పారా, జంగిల్ కత్తెరకు డబ్బులు చెల్లించేవారు. ప్రస్తుతం ఆ చెల్లింపులను నిలిపివేయడంతో పని ప్రదేశానికి పరికరాలను తేవడానికి కూలీలు వెనకాడుతున్నారు. గతంలో పని ప్రదేశంలో ఎండ తగలకుండా ఉండేందుకు కార్పాలి న్ టెంట్లు, పంపిణీ చేశారు దీంతో పాటు ప్రధమ చికిత్స కిట్లు కూడా అందుబాటులో ఉండేవి. కానీ ఇప్పుడా వేమి కనిపించడం లేదు. కనీసం మంచినీళ్ళ సదుపాయం కూడా లేకపోవడంతో కూలీలు ఇంటి దగ్గర నుంచే నీళ్ల సీసాలను తెచ్చుకుంటున్నారు. గతంలో ఈ సదుపాయాల నిమిత్తం అందించిన సొమ్ము ప్రస్తుతం ఏమైంది? అని పలువురు కూలీలు ప్రశ్నిస్తున్నారు.

అప్పుడాలా..... ఇప్పుడిలా....

మండలంలో మొత్తం సుమారుగా 10వేలు మంది కూలీలు పనులకు వెళ్లగా వారిలో సుమారు 5000 మంది గుణపం పనులు చేస్తుంటారు గుణపానికి రోజుకు రూ 10 చొప్పున వారానికి రూ 60 చెల్లించాల్సి ఉండగా వాటిని రద్దు చేయడంతో కూలీలు నష్టపోవాల్సి వస్తుంది.

కానరాని ప్రధమ చికిత్స కిట్లు



ఉపాధి కూలీలకు ప్రమాద వశాత్తు గాయాలైతే ప్రధమ చికిత్స చేసేందుకు మెడికల్ కిట్లు అందజేసేవారు. అవి ఇప్పుడు ఎక్కడ కనిపించట్లేదు. గాయాలైన వారిని నేరుగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తు న్నారు. స్వల్ప గాయాలైన కూలీలు సొంతంగా గ్రామీణ వైద్యుల వద్ద చికిత్స చేయించు కుంటున్నారు.

నీడ పరదాలు ఏవి?

వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో గతంలో ప్రతి గ్రూపు ఒక టార్పాలిన్ టెంట్లు అమర్చుకొని పనిచేస్తుండేవారు. ప్రస్తుతం ఆ సదుపాయం లేక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండొచ్చిన వానొచ్చినా పని ప్రదేశాల్లో తలదాచుకోవడం కష్టమవుతుందని వాపోతున్నారు.



కేసీఆర్‌కుటుంబం తెలంగాణకు దోచుకుంది

మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్


నవతెలంగాణ -మరిపెడ

అబద్ధాల కోరు బిజెపి టిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మరని ఆ పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని , కాంగ్రెస్ పార్టీని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని, దేశంలో అభివద్ధి చేసిందని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మిడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి 400 కాదు కదా కనీసం 150సీట్లు కూడా రావని జోస్యం పలికారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో బీజేపీ లేనేలేదని, ఈ ఎన్నికల్లో ఉత్తర ప్రదేశ్ లో సైతం బీజేపీ మెజార్టీ స్థానాలు కోల్పోవటం ఖాయమన్నారు. బీజేపీ కి ఓటేస్తే బీఆర్ ఎస్ కు వేసినట్లే, బీఆర్ ఎస్ కు వేస్తే బీజేపీకి వేసినట్లే అన్నారు. రాష్ట్రం బీఆర్ ఎస్ ఫేయిల్ కావటంతోనే నిరంకుశ పాలనకు స్వస్తి పలికి కాంగ్రెస్ కు ప్రజలు పట్టం కట్టారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం రెండు సార్లు పదవులు తణ ప్రాయంగా వదిలేశానని, కేసీఆర్ కుటుంబం తెలంగాణను పూర్తిగా దోచుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ ను గెలిపిస్తేనే రాష్ట్రంలో అభివద్ధి నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, బీజేపీ, బీఆర్త ఎస్ లకు వేస్తే ప్రజలు మరింత పేదరికంలోకి నెట్టివేయ బడతారన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో అన్ని సదుపాయాలను కల్పించి, గ్రామాలను బలోపేతం చేసిందన్నారు. కరెంటు, రోడ్లు, బడులు, ఐఐటీ, ఆర్ఎఫ్ సీఎల్, ఎంఎంటీ, బహులార్ధ సాధక కట్టడాలు ఎన్నోనిర్మించిందన్నారు. కానీ నేడు బీజేపీ అన్ని నిర్వర్యం చేస్తోందనని దుయ్యబట్టారు. వ్యవసాయ చట్టాలు రూపొందించి దేశంలో బంజారులకు, గిరిజనులకు, ఆదివాసులకు భూములు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే అని గుర్తు చేశారు. అన్ని రకాలుగా పటిష్ఠంగా ఉన్న దేశాన్ని బీజేపీ భ్రష్టు పట్టించిందన్నారు. ఈసారి ప్రజలు రాహుల్ గాంధీకి పట్టం కడతారన్నారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పనులు, అభయ హాస్పిటల్ కింద పెన్షన్, ఊరికి బస్సు సౌకర్యం, సింగరేణి బొగ్గు గనుల విస్తరణ, ఆస్పత్రులు, అంగన్వాడీలు, ఇందిరమ్మ ఇండ్లు, పోడు భూముల పట్టాలు, తెలంగాణ, ఇచ్చింది, ఆరోగ్యశ్రీ, భారీ పరిశ్రమలు ఇలా అనేక వాటిని ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు భీమా నాయక్, షేర్ లింగంపల్లి మాజీ ఎమ్మెల్యే శంకర్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, మండల నాయకులు రాంలాల్, అంబరీష, మైనార్టీ నాయకుడు అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు వాహనాలపై రాయితీ కొనసాగించాలి

జాతీయ బంజారా మిషన్ జిల్లా అధ్యక్షులు
బానోత్ రమేష్ నాయక్

నవతెలంగాణ -మరిపెడ



గిరిజనుల వాహనాలపై రాయితీలను కొనసాగించాలని జాతీయ బంజారా మిషన్ జిల్లా అధ్యక్షులు బానోత్ రమేష్ నాయక్ అన్నారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీల అభివద్ధి కోసం ఉపాధి కల్పన దష్టిలో ఉంచుకొని వాహనాలపై రాయితీ 45 శాతం మహిళలకు 35% పురుషులకు అందించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ స్కీంను ఏప్రిల్ నుంచి పరిశ్రమల శాఖ ద్వారా కాకుండా ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ ద్వారా పొందాలని ఉత్తర్వులు ఇచ్చిందనీ, నిరుపేద ఎస్సీ, ఎస్టీ ప్రజలకు అండగా దండుగ ఉంటామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అదే నిరుపేద ప్రజలకు మోసం చేయడానికి కంకణం కట్టుకుందని రమేష్ నాయక్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలన చూస్తుంటే ఏరి కోరి చేసుకున్న మొగుడు ఎగిగి ఎగిరి తన్నిన పడలే అన్నటు వ్యవహరిస్తే మీ నడ్డి వీరిచే భాధ్యత మా దళిత బిడ్డలు తీసుకుంటారని హెచ్చరించారు.ఇప్పటికైనా మేల్కొని ఈ స్కీం ను యధావిధిగా తక్షణమే కొనసాగించాలేని యెడల జాతీయ బంజారా మిషన్ ఆధ్వర్యంలో గిరిజనులకి వాహనాలపై రాయితీ కల్పించి న్యాయం జరిగే వరకు గిరిజనుల పక్షాన నిలబడి, ప్రభుత్వ మెడలు వంచి యధావిధిగా ఉత్తర్వులు జారీ చేసే అంతవరకు ఉద్యమాన్ని ఉధతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గాంధీనగర్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు



నవతెలంగాణ-గణపురం

మండలంలోని గాంధీనగర్ గ్రామంలో శుక్రవారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. మాజీ సర్పంచ్ మాదం మమతా సుధాకర్ ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగను డప్పు చప్పులతో అట్టహా సంగా నిర్వహించారు. గ్రామస్తులందరూ బోనాలతో బయలుదేరి పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు. ప్రతి సంవత్సరం బోనాల పండుగను అట్టహాసంగా నిర్వహిస్తామని తెలిపారు. గ్రామస్తులందరూ ఒకేసారి బోనాలతో బయలుదేరి అమ్మవారికి పూజలు చేస్తామన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో చలివేంద్ర ప్రారంభం

నవతెలంగాణ - ములుగు



స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో గండ్రకోట సుధీర్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. శుక్రవారం ఫౌండేషన్ వ్యవస్థాపకులు గండ్ర కోట సుధీర్ హాజరై చలివేంద్రంను ప్రారంభించి మాట్లాడారు. ములుగు జిల్లా మండల కేంద్రానికి జంగాలపల్లి, కన్నాయిగూడెం, సర్వాపూర్, పత్తిపెల్లి పాలసాబ్ పల్లి, మదనపల్లి, కేశపూర్, పాపయ్యపల్లి కొన్ని వందల గ్రామాల ప్రజలు నిరంతరం బస్టాండ్ కేంద్రంగా పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారని, వారి సౌకర్యార్థం స్వచ్ఛందంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతరాజు చింత గణేష్, రాజేష్, కార్తీక్, స్థానిక ఆటో యూనియన్ నాయకులు లాల రాజు, సురేషు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

'బాబు జగ్జీవన్‌రామ్' ఆశయాలు కొనసాగించాలి

- **జిల్లాకలెక్టర్ భవేష్ మిశ్రా**

నవతెలంగాణ-భూపాలపల్లి



చిట్ట చివరి పేద కుటుంబం వరకు పథకాలు చేరే విధంగా అధికారులు పని చేసినప్పుడే మహనీయుల ఆశయాలను సాధించిన వారమవుతామని, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యనభ్యసించడం వల్ల ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పు వస్తుందనడానికి జగ్జీవన్ రామ్ జీవితం నిదర్శనమని అన్నారు. 1936 సంవత్సరం నుండి 1986 వరకు దాదాపు 50 సంవత్సరాలు సీనియర్ పార్లమెంటేరియన్ గా పనిచేసిన ఏకైక వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. 1946లో జగ్జీవన్ రామ్ నాటి జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజాసేవలో ప్రజల మన్ననలు పొందారని అన్నారు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ లో కార్మికమంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా సామాజిక న్యాయాన్ని రాజ్యాంగంలో పొందుపరచబడిందని అన్నారు. 45 సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని అన్నారు. 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నారని, ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు మార్గం సుగమం ఏర్పడిందని అన్నారు. దేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీ కాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించడానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం అన్నారు. నేటి తరం యువతకు డా"బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శమని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, డిఆర్డీఓ నరేష్ ,డిపిఓ నారాయణరావు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు వివిధ కులసంఘాల నాయకులు ఆర్.భద్రయ్య, బి.సారయ్య, సంతోష్ నాయక్ , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ జీవితం ఆదర్శనీయం : జిల్లా ఎస్పీ



బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మణీయమని, ఆయన జీవితం ఆదర్శనీయం అని జయశంకర్ భూపాల పల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మాజీ ఉపప్రధాని సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివక్ష లేని సమాజం కోసం జగ్జీవన్ రామ్ కృషి చేశారని, దేశ పురోభివద్ధికి పునాదులు వేశారని కొనియాడారు. భూపాలపల్లి డీఎస్పి ఏ సంపత్ రావు, సీఐ నరేష్‌కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, ఆర్ఎస్ ఐలు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, ఏఆర్ స్పెషల్ పార్టీ, సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుల జీవిత చరిత్ర తెలుసుకోవాలి : జిల్లా అదనపు కలెక్టర్



నవతెలంగాణ - ములుగు

మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని, వారి చరిత్రను, వారు చేసిన త్యాగాలను తెలుసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) పి. శ్రీజ అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవనం సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో ఆమె పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగం రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు జగ్జీవన్‌రామ్ అని తెలిపారు. దేశ రక్షణశాఖ మంత్రిగా ఆయన పనిచేశారని, కీలక సమయంలో సరిహద్దులను కాపాడి దేశాన్ని ఒక్కటి చేసిన మహనీయుడని కొనియాడారు. బాలికల విద్యకు సైతం ఆయన ప్రాధాన్యత కల్పించారని, తన కుమార్తెను ఇండియన్ ఫారిన్ సర్వీస్ వంటి ఉన్నత చదువులు చదివించారని, మహిళలు చదివితే కుటుంబంతో పాటు సమాజాభివృద్ధికి అవకాశం ముంటుందని తెలియజేసిన మహనీయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి తుల రవి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి


ఐటీడీఏ ఏపీఓ వసంతరావు



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మహనీయుల త్యాగాలను ఆదర్శంగా తీసుకొని భావితరాల వారికి వారి త్యాగాలను తెలియజేయాలని ఐటీడీఏ ఏపీఓ వసంతరావు తెలిపారు. ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజలను చేశారు. అనంతరం ఏపీఓ మాట్లాడుతూ రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా కొనసాగిన వ్యక్తి జగ్జీవన్‌రామ్ అని అన్నారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ క్రాంతికుమార్, ఎస్ఓ రాజ్‌కుమార్ జేడీఎం కొండలరావు, డీటీ అనిల్ కిషోర్ మహేందర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు వినియోగించుకోవాలి



డీఆర్డీఓ పీడీ నరేష్

నవతెలంగాణ-గణపురం

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఓ పీడీ నరేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని బసవరాజుపల్లి గ్రామ చెరువులో జరుగుతున్న పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుండి సగటు కూలి 300 రూపాయలకు పెంచామన్నారు. ఈ కూలి కొలతల ప్రకారం చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు 100 రోజులు పనిచేయాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని ఉదయం ఆరు గంటల నుండి 9 గంటల వరకు సాయంత్రం నాలుగు నుండి ఆరు గంటల వరకు పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, టెక్నికల్ అసిస్టెంట్ నవ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో ధైర్యం నింపేందుకే ఫ్లాగ్ మార్చ్



చిట్యాల సిఐ మల్లేష్

నవతెలంగాణ-గణపురం

ప్రజల్లో ధైర్యం నింపేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని చిట్యాల సీఐ మల్లేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో లోక్ సభ ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గ్రామం లోని ప్రధాన రహదారి వెంట తిరుగుతూ ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారిలో ధైర్యాన్ని నింపే విధంగా ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మల్లేష్ మాట్లాడుతూ ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. పోలీసులు ప్రజల కోసం నిరంతరం పనిచేస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి, సీఆర్పీఎఫ్ సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ప్రధానోపాధ్యాయుడు మృతి

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని ఎడపెల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రత్నాల అచ్చిరెడ్డి(57) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాల్లోకెళ్తే... సూరారం గ్రామానికి చెందిన రత్నాల అచ్చిరెడ్డి అతని మరదలు కొడుకు వివాహం బొమ్మపూర్ గ్రామంలో ఉంది. పెళ్లి బిజీలో బొమ్మపూర్ టు అంబటిపల్లి అక్కడనుండి మహా దేవపూర్‌కు వెళుతుండగా గురువారం రాత్రి బొమ్మపూర్ సమీపంలో పోచమ్మ చెట్టు వద్ద ఆగి ఉన్న డీసీఎంను వెనకనుంచి ఢీకొట్టగా అక్కడికక్కడే మృతిచెందాడు. పోస్టుమార్టం నిర్వహించి అతని సొంత గ్రామం సూరారం తీసుకెళ్లి శుక్రవారం దహన సం స్కరణలు నిర్వహించారు. బీఎస్పీ రాష్ట్ర నాయకుడు సల్ల నారా యణరెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకులు మహాదేవపూర్ మం డల ఉపాధ్యాయు లు, ప్రజా ప్రతినిధులు, బంధువులు అంతిమ యాత్రలో పాల్గొ న్నారు. అతని మరణం తీరని లోటు అని పేర్కొన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించాలి

- **ఎన్ఐఆర్డీ ప్రొఫెసర్, డాక్టర్ ముత్యాలు**

నవతెలంగాణ-మల్హర్‌రావు



జాతీయ గ్రామీణ ఉపాధిహామీలో జాబ్ కార్డులున్న ఎస్సి, ఎస్టీ కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించాలని ఎన్ఐఆర్డీ ప్రొఫెసర్,డాక్టర్ ముత్యాలు ఉపాధిహామీ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా సిఆర్డి కోఆర్డినేటర్స్ రఘు, నితిన్, మండల ఏపీఓ హరీష్‌తో కలిసి మండలంలోని నాచారం గ్రామంలో చెరువు పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఫెసిలిటేషన్ ప్రాజెక్టు కూలీలను ఉద్దేశించి మాట్లాడారు ఎస్ ఆర్ ఎం వర్క్స్, వాటర్ హార్వెస్టింగ్, ఫారం ఫౌండ్స్, ఎస్సి, ఎస్టీ జాబ్ కార్డ్స్ కూలీలకు ఎక్కువ పని దినాలు కలిపించాలన్నారు.కూలీలకు అన్నిరకాల పేమెంట్స్ ఇన్ టైంలో పూర్తి చేయాలని సూచించారు.పని ప్రదేశాల్లో కూలీలకు మంచినీరు, నీడ, మెడికల్ కీట్స్, ఓఆర్ఎస్ తదితర కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం కూలీలకుఅన్ని, క్లస్టర్ ఫెసిలిటేషన్ ప్రాజెక్ట్ ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్స్ రమేష్, శేఖర్, సిసి వెంకట్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, మేట్స్, కూలీలు పాల్గొన్నారు.

సీనియర్ నాయకులు భిక్షంరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

- **సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య**

నవతెలంగాణ-గోవిందరావుపేట



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు తుమ్మల భిక్షంరెడ్డి మృతి బాధాకరం అని పార్టీకి తీరని లోటు అని, ఆయన ఆశయాలు కొనసాగించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య అన్నారు. శుక్రవారం మండలం లోని కోటగడ్డ గ్రామంలో పార్టీ మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి అధ్యక్షతన భిక్షంరెడ్డి సంతాప సభ జరిగింది. ముఖ్య అతిథిగా నాగయ్య హాజరై మాట్లాడారు. కమ్యూనిస్ట్ ప్రమాణలకు అనుగుణంగా సోషలిజం ఆశయ సాధనకు జీవితాంతం కృషి చేసిన నాయకుడు భిక్షం రెడ్డి అని అన్నారు. పార్టీ లో అనేక మంది సభ్యులను, కార్యకర్తలని నాయకులుగా తీర్చిదిద్దాడని అన్నారు. ప్రజా ఉద్యమాలు నిర్మించే క్రమంలో అనేక నిర్బంధాలని ఎదుర్కొన్నాడని అన్నారు. అయినా మొక్కవోణి దీక్షతో పార్టీలో పని చేశాడని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ఉద్యమించారని అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ భిక్షం రెడ్డి కమ్యూనిస్ట్ పార్టీ తొలి రోజుల్లో ములుగు తాలూకా సభ్యుడిగా పని చేశాడని, ఆయన యువకులను వెన్ను తట్టి ఉద్యమంలో ప్రోత్సహించిన నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమళ్ళ రంగయ్య, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, గోవిందరావుపేట మండలం ఎంపిపి సూడి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, టీడీపీ రాష్ట్ర నాయకులు అనంతరెడ్డి, కుటుంబం సభ్యులు తుమ్మల కృష్ణరెడ్డి, అతని భార్య అనసూర్య, తుమ్మల సుధాకర్, జిల్లా కమిటీ సభ్యులు చిట్టీ బాబు, రఘు పతి, వాసు, గఫుర్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 350 మంది పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను తరలిస్తే చర్యలు : ఎస్ఐ



నవతెలంగాణ - ములుగు

గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను తరలిస్తే చర్యలు తీసుకుంటామని వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజు వాహనదారులను హెచ్చరించారు. శుక్రవారం వెంకటాపూర్ పాలంపేట గ్రామాల మధ్య వాహనాల తనిఖీ నిర్వహించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు వాహనదారుల వాహన పత్రాలను పరిశీలించి వదిలిపెట్టారు. రహదారి వెంట కూలీలతో వస్తున్న గూడ్స్ వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు.పరిమితికి మించి కూలీలు ఉండడంతో సదరు డ్రైవర్‌కు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రైవేటు వాహనాల్లో పరిమితి నుంచి కూలీలను తీసుకెళ్లడం సరికాదని అన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు.

సంక్షేమ హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలి

- **ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు**

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



సంక్షేమ హాస్టల్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ సంక్షేమాల శాఖల పరిధిలో ఉన్నటువంటి పెండింగ్ లో ఉన్న 5.485 కోట్ల రూపాయలు డైట్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని కోరారు. గురుకులాలకు సంబంధించి కేజీబీవీలు ఆశ్రమ పాఠశాలలు జనరల్ ప్రీమెట్రిక్ పోస్టుమెట్రిక్ హాస్టల్స్ లో నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు సకాలంలో బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించడానికి ఆటంకంగా మారిందనీ, హాస్టల్ వార్డెన్ స్కూల్ మె స్ కాస్మోటిక్ బిల్లులు రాకపోవడం వల్ల హాస్టల్లో ఉండి చదువుకునే విద్యార్థులందరికీ మెనూ ప్రకారం భోజనం అందించడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ సంబంధించి సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి కమలాకర్, వంశీ, కర్ణాకర్ అది, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కే జీవితం అంకితం

- **జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు**


నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



ప్రజల మధ్యనే ఉంటూ బీఆర్ఎస్ తరఫున ప్రజలకు సేవ చేస్తానని, నా జీవితాన్ని పార్టీకి అంకితం చేశానని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మీనరసింహారావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తన నివా సంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంత మంది వ్యక్తులు పాత వీడియోలను ఇప్పుడు బయటకు తీసి ఏదో పార్టీ మారు తున్నాడని ప్రచారం చేయడంలో నిజం లేదన్నారు. కడియం శ్రీహరితో ఉన్న విడియో గత ఏడాది మా పెద్ద నాన పరమపదించినప్పుడు వచ్చిన వీడియోను కొంత మంది కావాలని పనిగట్టుకొని ట్రోల్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ వీడేది లేదని, గతకంటే ఇంకా కష్టపడి పనిచేస్తూ ప్రజలకు అం డగా ఉంటానన్నారు. ప్రజల సమస్యలను నా సమస్యలుగా అనుకొని తీర్చడానికి కృషి చేస్తా అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ రైతులకు ధాన్యం బోనస్ రూ.500లు ఇస్తామని చెప్పారని, అది వెంటనే అమలు చేయాల న్నారు. వర్షాకాలం, ఎండకాలం పంటలు కూడా రైతులకు వచ్చాయని, ధాన్యాన్ని విక్రయిస్తున్నారన్నారు. వెంటనే బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకే బోరు

నవతెలంగాణ-గణపురం



ప్రజల దాహార్తి తీర్చేందుకే బోరు వేయించినట్లు పంచాయతీ కార్యదర్శి షఫీ అన్నారు. శుక్రవారం రాత్రి ధర్మారావుపేట గ్రామంలో వేసవిలో తాగునీటి కొరత లేకుండా ఉండేందుకు గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో ఎల్ భాస్కర్ సమక్షంలో ఎస్సీ కాలనీ, బీసీ కాలనీలో మూడు బోర్‌వెల్స్ వేయించినట్లు ఆయన తెలిపారు.

కాళేశ్వరం దేవస్థానం ఇన్‌చార్జి ఈవోగా మారుతి

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవ పూర్ మండలం లోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం ఇన్‌చార్జి ఈవోగా మారుతి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఈవో మహేష్ కొడవటంచ దేవస్థానంకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో మారుతి ఇన్‌చార్జి ఈవోగా బాధ్యతలు చేపట్టారు.

నేడు తుక్కుగూడలో జనజాతర సభ

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్



నవతెలంగాణ - ములుగు

నేడు తుక్కు గూడలో జరిగే జనజాతర సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేలాదిగా తరలి రావాలని కోరారు. దేశ ముఖచిత్రాన్ని మార్చివేసే కీలకమైన లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డ మీద నుంచే జంగ్ సైరన్ ఊదాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి కుమార్‌గౌడ్, జిల్లా కార్యదర్శి అశోక్‌గౌడ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఇఫ్తార్ విందు.. హాజరు కానున్న మంత్రి శ్రీధరబాబు



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని జామ మజీద్ లో రేపు నిర్వహించే ఇఫ్తార్ విందుకి ఐటీ,ఇండస్ట్రీస్, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు హాజరవుతున్నట్టు మండల అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 05:30 గంటలకు ఇఫ్తార్ విందులో పాల్గొంటారని తెలిపారు. సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, బీసీ సెల్ మరియు కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

శిక్షణ తరగతులకు సకాలంలో హాజరు కావాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ విధులు కేటాయించనున్న పిఓలు, ఎపిఓలకు 6వ తేది నిర్వహించనున్న ఒక రోజు శిక్షణా కార్యక్రమానికి నిర్దేశిత సమయంలోగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. శిక్షణా కార్యక్రమానికి పిఓలు, ఎపివోలు హాజరుపై శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఏప్రిల్ 4 వ తేదీన నిర్వహించిన శిక్షణా తరగతులకు గైర్హాజ



రైన 22 మంది సిబ్బంది తప్పక ఈ శిక్షణకు హాజరుకావాలన్నారు. పిఓలు, ఎపిఓలను రెండు బ్యాచ్ లుగా విభజించి మొదటి బ్యాచ్ కు 4వ తేదీన శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. రెండవ బ్యాచ్ కు 6వ తేదీ శనివారం జిల్లా కేంద్రంలోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాల, అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు శిక్షణా కేంద్రానికి చేరుకోవాలని సిబ్బంది హాజరుపై సిబ్బంది మేనేజ్మెంట్ నోడల్ అధికారులు హాజరైన సిబ్బంది హాజరు వివరాలు అందచేయాలని తెలిపారు. శిక్షణా కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని, ఎలాంటి మినహాయింపు లేదని పేర్కొన్నారు. శిక్షణకు వచ్చే సిబ్బంది ఉదయం, సాయంత్రం రెండు విడతల హాజరు ఇవ్వాలని, గైర్హాజరైన సిబ్బందిపై ఎన్నికల సంఘం నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. పీఓ, ఎపివోలకు పోస్టల్ బ్యాలెట్ జారీకై ఫారం 12 తో పాటు విధులు కేటాయించిన ఉత్తర్వులు ప్రతి, ఎన్నికల సంఘం గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు)తో జిరాక్స్ ఇవ్వాలని అన్నారు. ఫారం 12 నందు ఓటు హక్కు కలిగిన పార్లమెంట్, శాసనసభ నియోజకవర్గాల పేర్లు, ఓటుహక్కు కలిగిన పోలింగ్ కేంద్రం నంబర్ అలాగే ఓటరు జాభితాలోని సీరియల్ నంబర్ ను తప్పక నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు.

బిజెపి లీగల్ సెల్ జిల్లా కన్వీనర్‌గా కన్నోజు సునీల్ కుమార్

నవతెలంగాణ - ములుగు

జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో గురువారం జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్‌గా కన్నోజు సునీల్‌కి బాధ్యతలు అప్పగించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేకతను ఎప్పటికప్పుడు ఎండ బెట్టుతూ ఉద్యమాలు చేయడంలో ప్రజల పక్షాన పార్టీ ముందంజలో ఉంటుందని అన్నారు. అక్రమ కేసులు బనాయించి బిజెపి కార్యకర్తల పై దాడులు పాల్పడితే సహించేదే లేదని అన్నారు. కన్నోజు సునీల్ జిల్లా కోర్టు న్యాయవాదిగా పనిచేస్తూ ఎంతో అనుభవం ఉన్న వ్యక్తిగా కొనియాడారు. అతని సేవలను గుర్తించి పార్టీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్‌గా నియమించామన్నారు. కన్నోజు సునీల్ మాట్లాడుతూ తనను నియమించిన జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభ్యున్నత కొరకు కష్టపడుతానని అన్నారు. గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, మండల అధ్యక్షులు గాదం కుమార్, జిల్లా నాయకులు అలె శోభన్, కారు పోతుల యాదగిరి, దొంతి రెడ్డి రవి రెడ్డి, కావేరి సంతోష్ బీజేవైఎం జిల్లా నాయకులు కత్తి హరీష్ పాల్గొన్నారు.

క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి

వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేకున్నా వైద్యం చేస్తు ప్రజలను మోసం చేస్తున్న ఆర్ఎంపీల, పిఎం.పి ల పై సమగ్ర విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆతుకూరి శ్రీకాంత్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఈ మధ్యకాలంలో వైద్య ఆరోగ్యశాఖ టనేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేకున్నా వైద్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇంజక్షన్స్ సెలైన్సు రక్త మూత్ర పరీక్షలు చేస్తూ ల్యాబ్స్ మెడికల్ షాపులు నడిపిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామంటూ విడుదల చేసిన పత్రికా ప్రకటనను ఆహ్వానిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఆర్ఎంపీలు పీఎంపీలు సేవ పేరుతో మోసం చేస్తూ పేద ప్రజల రక్తాన్ని పీలుస్తున్నారని ఆరోపించారు. ప్రజల నమ్మకాన్ని వారి అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ వైద్యం వైపు మరలకుండా అర్హత అనుభవం లేకున్నా ధనార్జనే ధ్యేయంగా కొనసాగుతున్నారని మండిపడ్డారు. కార్పొరేటు ప్రైవేటు హాస్పటల్లో బహుమతులు తీసుకుంటూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ల కోసం పేద ప్రజలను రెఫర్ చేస్తూ వైద్యం చేస్తున్న మెడికల్ రిజిస్టర్ బోర్డులో నమోదు కాకుండా లెటర్ హెడ్స్ మెయింటైన్ చేస్తూ అక్రమ ధనార్జన ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఉన్న కొంత మంది నకిలీ ఆర్ఎంపి, పిఎంపి వైద్యులపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి మెడికల్ షాపులు ల్యాబ్స్ సీజ్ చేసి క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.

రైతులకు శాపంగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వం

రైతు సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న సీతారాం నాయక్

నవతెలంగాణ - ములుగు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు శాపంగా మారిందని మహబూబాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో రైతు సత్యాగ్రహ దీక్షలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇంచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ ఇస్తామని మోసం చేశారని, రైతు కూలీలకు 12 వేలు, వరికి 500 బోనస్, వరి పంటకి 25000 పరిహారం ఇలాంటి ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేయడంలో వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ఇప్పటికైనా రైతులను ఆదుకోవాలని కోరారు.



జగ్జీవన్ రామ్ అడుగుజాడల్లో నడవాలి

జిల్లా బీజేపీ కార్యాలయంలో దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్ ఆధ్వర్యంలో శుక్రవారం భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహబూబాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. జగ్జీవన్‌రామ్ అడుగుజాడల్లో యువత నడవాలని పిలుపునిచ్చారు.

బీజేపిలోకి చేరికలు

ములుగు నియోజకవర్గం గోవిందరావు పెట్ మండలం పస్రా గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కడియాల నరేంద్ర బాబు బీజేపి గూటికి చేరారు. వారికి మహబూబాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నమ్ముకున్న కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటానని అన్నారు. పార్టీ గెలుపు కోసం శ్రేయ శక్తుల కషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, నియోజకవర్గ ఇన్చార్జి పోలేపల్లి నారోత్తం రెడ్డి, జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల పరిధిలోని గ్రామాల్లో అక్రమంగా మద్యం బెల్ట్ షాపు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజు హెచ్చరించారు. శుక్రవారం రాత్రి మండలం లోని జీడికల్ గ్రామంలో అక్రమంగా మద్యం అమ్మకాలు జరుగుతున్న షాపుపై ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుమారు 15560రూపాయల విలువ చేసే మద్యం సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు .

బాబు జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

స్వాతంత్ర్య సమరయోధులు, సంఘసంస్కర్త, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు అన్నారు. జగ్గీవన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్ జయంతి

నవతెలంగాణ గణపురం

మండలం లోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో శుక్రవారం ఇంచార్జి చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ గారి 117 వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కెటిపిపి లోని సర్వీస్ భవనం సమావేశ మందిరంలో భారతదేశ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్ని విభాగాల సూపరింటెండెంట్



ఇంజనీర్లు అడ్మిని స్ట్రేటివ్ పివివి మురళి మోహన్ ఎస్ఇ ఓం , ఎం ఐవిఎల్ కోటేశ్వర రావు, ఎస్ఇ సిహెచ్ పి జే రామకష్ణ, రామ్ ముత్యాల రావు ఎస్ఈ, సివిల్ ఇంజనీర్స్ రఘుపతి, రవీందర్ నాయక్, సంతోష్, చందన్ సింగ్, ఇంజనీర్స్ అసోసి యేషన్ నాయకులు, వివిధ సంఘాలు, ట్రేడ్ యూనియన్, అర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో

నవతెలంగాణ మహాదేవపూర్

మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణంలో శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంఎస్పి తుడిచేర్ల దుర్గయ్య మాట్లాడుతూ.. భారతదేశానికి దిశా నిర్దేశం చూపిన వ్యక్తి మహానేయుడు బాబు



జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. సీనియర్ నాయకులు లింగాల రామయ్య మాట్లాడారు. కార్మికుల కోసం కర్షకుల కోసం బాబు జగ్జీవన్ రామ్ పోరాటం చేశారని గుర్తు చేశారు. సీనియర్ నాయకులు నల్లబూగ ధర్మయ్య, కుమ్మరి చిన్న లక్ష్మణ్, మేరు లక్ష్మణ్, మేడిగడ్డ నాగరాజ్, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మంథని రవితేజ. ఎమ్మార్పీఎస్ నాయకులు చింతకుంట్ల సదానం దం, కొలుగురి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

